

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :188 | ఆదివారం నవంబర్ 01, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

జీఎస్ఎల్వీ ఎఫ్18 ప్రయోగం విజయవంతం



జీఎస్ఎల్వీ ఎఫ్18 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో ఘనత చేరింది. ఈ విజయంపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు చేస్తోన్న కృషి దేశానికి గర్వకారణమని కొనియాడారు.
"మన అంతరిక్ష రంగ శాస్త్రవేత్తల అంకితభావం, ప్రతిభ దేశాన్ని ఎప్పటికప్పుడు గర్వపడేలా చేస్తున్నాయి. మన స్వదేశీ ఉపగ్రహ నేవిగేషన్ వ్యవస్థ-నావిక్ బలోపేతం దిశగా ఇది కీలక ముందడుగు. ఎన్వీఎస్-03 ఉపగ్రహం మెరుగైన సామర్థ్యాలను ఇది హైలైట్ చేసింది. దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే నేవిగేషన్ సేవలకు ఈ ఉపగ్రహం మద్దతు అందిస్తుంది" అని మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.
శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం రెండో ప్రయోగవేదిక నుంచి శుక్రవారం రాత్రి 11.51 గంటలకు జీఎస్ఎల్వీ ఎఫ్18 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.

- 1. ఇస్రో విజయంపై ప్రధాని మోదీ హర్షం.
- 2. శాస్త్రవేత్తల అంకితభావం, ప్రతిభ దేశానికి గర్వకారణం.
- 3. నావిక్ నేవిగేషన్ వ్యవస్థ బలోపేతానికి కీలక ముందడుగు.
- 4. ఎన్వీఎస్-03 ఉపగ్రహం నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశం.
- 5. దేశవ్యాప్తంగా నేవిగేషన్ సేవలకు మరింత మద్దతు.



ఎప్పటికప్పుడు గర్వపడేలా చేస్తున్నారు: జీఎస్ఎల్వీ విజయంపై మోదీ అభినందనలు

ఆకాశమంత స్నేచ్ఛ...

నానమ్మను స్మరించుకున్న రాహుల్ గాంధీ, ప్రియాంక





- ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా నివాళులు.
- చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్న రాహుల్, ప్రియాంక.
- నానమ్మతో దిగిన ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేసిన నేతలు.
- ఇందిరాగాంధీ ధైర్యం,

2లో..

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక వాద్రాలు తమ నానమ్మ, దివంగత ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు వారి ఫొటోలను ఎక్స్ లో పోస్ట్ చేశారు. రాహుల్ గాంధీ 'దాదీ' ఇందిరా గాంధీ ఫొటోను పంచుకుంటూ " నీ ఒడిలో కూర్చోవడం,

బంగాళాఖాతంలో వాయుగుండం..

ఏపీకి మరో తుపాను ముప్పు

- బంగాళాఖాతంలో వాయుగుండం.
- తుపానుగా మారే అవకాశం.
- నవంబర్ 2--4 భారీ వర్ష సూచన.
- దక్షిణ కోస్తా, రాయలసీమకు ముప్పు.
- అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు ఆదేశం.



మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరిక.

అమరావతి: అర్నబ్ తుపాను నష్టం నుంచి కోలుకోక ముందే ఆంధ్రప్రదేశ్‌కు మరో తుపాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో ఇది కేంద్రీకృతమైంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశముంది. రేపు సాయంత్రానికి తుపానుగా మారి.. ఎల్లుండి సాయంత్రానికి తీర ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనావేస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

2లో..

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

- మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు.
- న్యూఢిల్లీలోని శక్తిస్థల్ వద్ద పుష్పాంజలి.
- సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో కలిసి నివాళులర్పించిన సీఎం.

మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలో "శక్తి స్థల్" వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ తో కలిసి "శక్తి స్థల్" సీఎం వద్ద నివాళులునివాళులు అర్పించారు.



అమిత్‌షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: మంత్రి పొన్నం



2లో..

రిజర్వాయర్లలో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి



2లో..

- ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్ల నిర్మాణాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలి.
- ఎల్‌నినో, నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి.
- సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాలకు రూ.120 కోట్లు మంజూరు.
- సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రత్యేక నిధులు.
- ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాలకు రూ.కోటి చొప్పున కేటాయింపు.

చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా? వద్దా?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

- 13 కోట్ల ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ వాదనకు సవాల్.
- 2.8 కోట్ల మంది మృతుల ఓట్లు తొలగించాలా?
- 6.30 కోట్ల మంది శాశ్వత వలస ఓటర్ల ఆచూకీ ఏది?
- అక్రమ వలసదారుల ఓట్లు తొలగించాలా? వద్దా?
- ఆధారాలు సమర్పించాలని కాంగ్రెస్‌కు డిమాండ్.
- కాంగ్రెస్‌పై కిషన్‌రెడ్డి, బండి సంజయ్ విమర్శలు.



2లో..

విద్యార్థిని కుటుంబానికి మహిళా కమిషన్ అండగా ఉంటుంది:



2లో..

అమరావతి: అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై రంపంతో దాడి జరిగిన ఘటన తీవ్రంగా బాధించిందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే మహిళా కమిషన్ బృందం స్పందించిందని తెలిపారు.

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థినిని బెంగళూరు ఆసుపత్రికి తరలింపు



2లో..

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

సంపాదకీయం

సర్దార్ స్మృతి.. సంకుచిత ప్రయత్నాలు

'స్వతంత్ర భారతదేశ వ్యవస్థ ఒక చట్టబద్ధతను, శక్తి సంపన్నతను సమకూర్చుకోవడానికి ప్రధానంగా ముగ్గురు వ్యక్తులు చేసిన కృషి కారణమనాలి. ఆ మహనీయులు గాంధీ, నెహ్రూ, పటేల్. ఈ సమున్నత గుర్తింపు నెహ్రూకు పూర్తిగా లభించింది. గాంధీకి భక్తి శ్రద్ధలతో జరిగింది. అయితే పటేల్‌ను ఎవరూ ఎక్కువగా పట్టించుకోలేదు'-- మహాత్ముని మనవడు రాజ్ మోహన్‌గాంధీ మూడున్నర దశాబ్దాల క్రితం రాసిన 'పటేల్: ఎ లైఫ్' అన్న పుస్తకం ఉపోద్ఘాతంలోని మాటలివి. నెహ్రూ మనవడు రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం నెహ్రూ శత జయంత్యుత్సవాలను అట్టహాసంగా, వైభవోపేతంగా నిర్వహించిన అనంతరం రాజ్ మోహన్ ఆ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజీవ్‌కు ముందు ఆయన తల్లి ఇందిరాగాంధీ దాదాపు పదహారేళ్ల పాటు అధికారంలో ఉన్నారు. ఆ కాలంలో ఆమె తన తండ్రి పండిట్ నెహ్రూ మరణానంతర ప్రతిష్ఠను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. ఈ పూర్వాపర సందర్భంలోనే రాజ్ మోహన్ రాసిన 'పటేల్: ఎ లైఫ్' తొలుత ప్రచురితమయింది. మూడున్నర దశాబ్దాల అనంతరం, రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయి ఉన్న నేపథ్యంలో ఆ పుస్తకం మరోసారి ప్రచురితమయింది. 2014లో నరేంద్ర మోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత పటేల్‌కు ఎనలేని ఘనతను చేకూర్చేందుకు, అదే సమయంలో నెహ్రూను అపఖ్యాతి పాలు చేసేందుకు సకల ప్రయత్నాలు జరిగాయి, జరుగుతున్నాయి.

రాజ్ మోహన్‌గాంధీ 'పటేల్'ను నేను తొలుత ఈ శతాబ్ది తొలినాళ్లలో చదివాను. ఇటీవల రెండోసారి చదివాను. రాజ్ మోహన్ ప్రశస్త పాండిత్య ప్రతిభకు 'పటేల్' ఒక దర్పణం. పటేల్, ఆయన కుమార్తె మణిబెన్ డైరీలు, పటేల్ సమకాలికుల, సహచరుల ప్రైవేట్ పేపర్స్, ప్రభుత్వ రికార్డులు, పాత దినపత్రికలు, పటేల్‌తో కలిసి పనిచేసిన వారితో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా రాజ్ మోహన్ ఈ గ్రంథాన్ని వెలువరించారు. పటేల్ బాల్యం, విద్యాభ్యాసంలో జాప్యం, కుటుంబ జీవనం, న్యాయవాదిగా కీర్తి కనకాలను సముపార్జించుకోవడం, స్వాతంత్ర్య సమరంలో పాత్ర, అన్నిటికంటే ముఖ్యంగా హోంమంత్రిగా అయిదు వందల సంస్థానాలను శాంతియుతంగా విలీనం చేసి సమైక్య భారత్‌ను సంస్థాపించడం మొదలైన విషయాలన్నిటినీ నిష్పాక్షిక పరిశీలనతో రాజ్ మోహన్ రాశారు.

పటేల్ రైతు కుటుంబంలో జన్మించారు. సహచర స్వాతంత్ర్య సమరయోధులు అయిన గాంధీ, నెహ్రూ, బోస్ పుట్టి పెరిగిన కుటుంబాలకు పూర్తిగా భిన్నమైన గ్రామీణ కుటుంబం నుంచి వల్లభ్ భాయి ప్రభవించారు. 1920ల్లో బార్డోలి సత్యాగ్రహానికి నాయకత్వం వహించడంలో పటేల్ తన అసాధారణ పట్టును నిరూపించుకున్నారు. రైతులను అమితంగా ఆకట్టుకుని వారిని తన వైపు తిప్పుకున్నారు.

మహాత్ముడిని పటేల్ తొలిసారి కలుసుకున్నప్పుడు ఇరువురూ తమ నలభైలలో ఉన్నారు. ఆ తొలినాటి సమావేశాల గురించి గాంధీ ఆ తరువాత ఇలా రాశారు: 'పటేల్ గురించి తెలుసుకోవడం ఎక్కువవుతున్న కొద్దీ, అతడి సహాయాన్ని తప్పక తీసుకోవాలనే సంకల్పం నాలో మరింత దృఢతరమవుతుండేది'. 'గాంధీతో పరిచయమయిన తరువాత కుటుంబం, వృత్తి, కీర్తి ప్రతిష్ఠల కంటే దేశ స్వాతంత్ర్య సాధనకే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించుకున్నానని' పటేల్ తదనంతర కాలంలో గుర్తుచేసుకున్నారు. పటేల్‌కు గాంధీలో ఒక ఋషి, ఒక యోధుడు, ఎటువంటి మినహాయింపులు లేకుండా విశ్వసించి, అనుసరించదగ్గ మార్గదర్శకుడు కనిపించారు. 1930ల్లో గాంధీ, పటేల్ ఒకే జైలులో పదహారు నెలల పాటు సహచర ఖైదీలుగా ఉన్నారు. ఆ సమయంలో గాంధీ పట్ల ప్రేమానురాగాలతో ఆయనకు పటేల్ సేవలు చేశారు. ఉదయం దంతధావనానికి వేపపుల్లను సిద్ధం చేయడం, నిమ్మరసం తీసి ఇవ్వడం, గాంధీ లేఖలు కొన్నిటికి నకళ్లు రాయడం మొదలైన పనులను పటేల్ శ్రద్ధతో నిర్వహించేవారు. మహాత్ముడు నిర్వహించిన సత్యాగ్రహ ఉద్యమాలు అన్నిటిలోను పటేల్ కీలకపాత్ర వహించారు. గాంధీ మార్గదర్శకత్వంలో కాంగ్రెస్‌ను మహా శక్తిమంతమైన జాతీయ సంస్థగా రూపొందించడంలో పటేల్ పాత్ర అవిస్మరణీయమైనది.

1930ల్లో నెహ్రూ, పటేల్ కాంగ్రెస్ ప్రధాన నాయకులుగా ఆవిర్భవించారు. రాజకీయ వ్యూహాలకు సంబంధించిన అంశాలపై ఇరువురి మధ్య తరచూ విభేదాలు వ్యక్తమవుతుండేవి. అయితే తొట్టతొలుత స్వాతంత్ర్యాన్ని సాధించాలి, స్వాతంత్ర్య సాధనకు గాంధీ నాయకత్వం అనివార్యం అనే రెండు విషయాలపై నెహ్రూ, పటేల్ మధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం ఉండేది. 'రాజకీయంగా మేము విభేదించిన అంశాల కంటే ఏకీభవించే అంశాలే ఎక్కువగా ఉండేవని' పటేల్‌తో సంబంధాల గురించి నెహ్రూ వ్యాఖ్యానించారు.

ఒక దశాబ్దం తరువాత ఈ ఇద్దరూ తమ విభేదాలను పూర్తిగా పక్కన పెట్టారు. గాంధీ హత్య జరిగిన మూడు రోజుల అనంతరం పటేల్‌కు రాసిన ఒక లేఖలో నెహ్రూ తన హృదయాన్ని ఇలా విప్పారు: 'బాపూ మృతితో అంతా మారిపోయింది. మనం ఒక భిన్నమైన, మరింత కష్టదాయకమైన ప్రపంచాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. మనం పాతికేళ్లకు పైగా పరస్పరం సన్నిహితంగా పనిచేస్తూ అనేక సమస్యలను కలిసి ఎదుర్కొన్నాం. ఈ కాలంలో మీ పట్ల నా అభిమానం, గౌరవం పెరిగాయని పూర్తి నిజాయితీతో చెబుతున్నాను'. నెహ్రూ సౌహార్ద పూర్వకమైన లేఖకు సర్దార్ అదే స్ఫూర్తితో ప్రతిస్పందించారు: 'మీ లేఖలో ప్రస్ఫుటమైన ప్రేమాభిమానాలు నన్ను గుండె లోతుల నుంచి కదిలించివేశాయి. మీరెంతో సద్భావనతో వెలిబుచ్చిన అభిప్రాయాలకు అదే రీతిన హృదయపూర్వకంగా నా స్పందనలను తెలియజేస్తున్నాను. దేశ ప్రయోజనాలకు మించినవేవీ లేవన్న ఆలోచన, మన మధ్య గల పరస్పర గౌరవాభిమానాలూ, మన దృక్పథాలలో వ్యక్తిగత ధోరణులలో గల వ్యత్యాసాలను అధిగమించి మనలనిద్దరినీ ఒకటిగా ఉంచాయి. నా విధ్యుక్త ధర్మాలను అదే స్ఫూర్తితో నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉన్నానని హామీ ఇస్తున్నాను'. ఈ మహోదాత్త రాజకీయ సహచరుల మధ్య నడిచిన ఉత్తరప్రత్యుత్తరాలలో హృదయాలను కదిలించివేసే వాటిలో ఇవి చాలా ప్రధానమైనవి.ఈ పరస్పర లేఖలు నెహ్రూ, సర్దార్‌పై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. వారిరువురూ తమ మధ్య ఉన్న విభేదాలను పూర్తిగా విస్మరించి ముక్కలైన దేశాన్ని ఒక సమైక్య జాతిగా నిర్మించేందుకు కలిసికట్టుగా కృషి చేశారు. హోం మంత్రిగా, ప్రధానమంత్రిగా పటేల్, నెహ్రూలు కలిసికట్టుగా పనిచేస్తున్న కాలంలో నెహ్రూ సర్వోత్కృష్టత, ప్రజాదరణ గురించి సర్దార్‌కు బాగా తెలుసు అని రాజ్ మోహన్ వ్యాఖ్యానించారు. 1948లో నెహ్రూ 59వ పుట్టినరోజు సందర్భంగా పటేల్ ఇలా అన్నారు: 'పండిట్ నెహ్రూను మహాత్మాగాంధీ తన వారసునిగా ప్రకటించారు. గాంధీజీ అంచనాలు, నిర్ణయం సరైనవని మనకు ఆయన మరణం తర్వాత తెలియవచ్చింది'.సర్దార్ పటేల్ 151వ జయంతి రోజున ప్రచురితమయ్యే ఈ కాలమ్‌ను రాజ్ మోహన్‌గాంధీ 1991లో తన 'పటేల్: ఎ లైఫ్' తొలిముద్రణకు రాసిన ఉపోద్ఘాతం నుంచి ఉటంకింపుతో ప్రారంభించాను. అదే పుస్తకానికి 2026లో ఆయన రాసిన ముందుమాట నుంచి ఉటంకింపులతో దీనిని ముగిస్తాను. రాజ్ మోహన్‌గాంధీ ఇలా రాశారు: 'రాజకీయ ప్రయోజనాల కోసం సర్దార్ స్మృతిని దుర్వినియోగం చేయడానికి జరుగుతోన్న ప్రయత్నాలను ఏమని భావించాలి? హిందూ ఆధిపత్య, ముస్లింల అణచివేత రాజకీయాలకు సర్దార్‌ను ఉపయోగించుకుంటున్న సంకుచిత ప్రయత్నాలు మనస్తాపం కలిగిస్తున్నాయి'. రాజ్ మోహన్ ఇంకా ఇలా రాశారు: 'మన దేశం ఇంటా బయటా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత సందర్భంలో నెహ్రూ, పటేల్ మధ్య ఉన్న, లేని విభేదాలను అతిశయించి చూపడం జాతి శ్రేయస్సుకు దోహదం చేయదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే అది ఉపయోగపడుతుంది. దేశ సమస్యలను పరిష్కరించడంలో నెహ్రూ, పటేల్ మధ్య సంవాదాలు జరుగుతుండేవి. ఇరువురి మధ్య విభేదాలు తీవ్రస్థాయిలోనే వ్యక్తమవుతుండేవి. ఇది సహజమే.ఎందుకంటే ఆ ఇరువురి నేపథ్యాలు, ప్రారంభ ప్రయాణాలు, దృక్పథాలు భిన్నమైనవి, తమ మధ్య ఉన్న విభేదాల పట్ల ఇరువురూ వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ స్పష్టంగా ఉండేవారు. ఆ విభేదాలను బహిరంగంగా ఒప్పుకున్న సందర్భాలూ ఉన్నాయి. దేశ శ్రేయస్సును విస్మరించని విభేదాలవి. కనుకనే అవి అర్థవంతమైనవి. వాటిలో ఒక నాటకీయత ఉండేది. ఇరువురి మధ్య ఏ అంశం విషయంలోనైనా నెలకొన్న వివాదం అంతిమంగా ఐక్యతతోనే ముగిసేది. నా పుస్తకం ఆ సత్యాన్నే స్పష్టం చేసింది'. పటేల్-- నెహ్రూ ద్వయానికి మార్గదర్శకత్వం వహించడంలో మహాత్ముని పాత్రను ప్రస్తావిస్తూ రాజ్ మోహన్‌గాంధీ ఇలా వ్యాఖ్యానించారు: 'గాంధీ--పటేల్-- నెహ్రూ త్రయం అసాధారణ స్వభావాన్ని పాఠకులు గుర్తిస్తారని, అలాగే ఎంతటి సంక్షోభం ఎదురైనప్పటికీ, అంతిమంగా ఆ ముగ్గురూ కలిసికట్టుగా ముందుకు సాగడానికి చూపిన సామర్థ్యం, సుముఖత భారతదేశానికి చేకూరిన ఆశీర్వాదాలుగా గుర్తిస్తారని ఆశిస్తున్నాను'.

ఎడిటర్ చైతన్య

ఆకాశమంత స్వేచ్ఛ...

మొదటిపేజీ తరువాయి

రెండు చేతులను పట్టుకోవడం, మాటలు వినడం, ఆ మాటలను తిరిగి చెప్పడం, ఎంతో అందమైన బహుమతి ఇచ్చావు దాదీ" అని అన్నారు.

ప్రియాంక గాంధీ వాద్రా కూడా నానమ్మతో చిన్ననాటి ఫొటోను పంచుకుంటూ ఇందిరా గాంధీ అసాధారణ శక్తి, వ్యక్తిత్వం కలిగిన మహిళగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు." ఆమె ఆకాశంలా స్వేచ్ఛగా, సముద్రమంత లోతుగా, భూమిలా దృఢంగా, అగ్నికంటే ప్రకాశవంతంగా ఉండేవారని" ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హిందీలో సోషల్ మీడియాలో దివంగత ప్రధానికి నివాళులర్పిస్తూ ఆమె ధైర్యం, సంకల్పం, దేశానికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. " నాలో శ్వాస ఉన్నంత వరకు సేవ ఆగదు. నా ప్రతి రక్తపు బొట్టు వరకు దేశాన్ని సజీవంగా ఉంచుతానని చెబుతున్నా " అని మరణానికి ఒక రోజు ముందు ఇందిరా గాంధీ చేసిన ప్రసంగాన్ని ఖర్గే గుర్తు చేసుకున్నారు.

విద్యార్థిని కుటుంబానికి మహిళా కమిషన్ అండగా ఉంటుంది:

మొదటిపేజీ తరువాయి

ఘటనలో గాయపడిన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసినట్లు వెల్లడించారు.

విద్యార్థినిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఆస్పత్రికి తరలించిన నేపథ్యంలో.. ఆమె తల్లితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు. బాధిత కుటుంబానికి మహిళా కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎలాంటి సహాయం అవసరమైనా, ఏవైనా ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని సూచించినట్లు పేర్కొన్నారు. బాధితురాలు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు రాయపాటి శైలజ తెలిపారు.

వేధింపులకు గురైతే మౌనంగా ఉండొద్దు

మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైనా, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించి సహాయం కోరాలని ఛైర్‌పర్సన్ సూచించారు. తమకు ఎదురయ్యే సమస్యలను మౌనంగా భరించకుండా ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.

మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాయపాటి శైలజ పేర్కొన్నారు.

రెస్క్యూ మిషన్ విఫలం.. భూమిపై కూలిపోనున్న టెలిస్కోప్



దాదాపు 22 ఏళ్లుగా అంతరిక్షంలో సేవలందిస్తున్న నాసాకు చెందిన 'స్విఫ్ట్ అబ్జర్వేటరీ' అనే భారీ టెలిస్కోప్ త్వరలో భూమిపై కూలిపోనుంది. ఈ టెలిస్కోప్ రెస్క్యూ కోసం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో.. అది అంతకంతకూ కిందికి దిగుతూ.. అతికష్టంగా ప్రయాణిస్తోంది. నేడో రేపో భూమిపై కూలిపోవచ్చని యూఎస్ స్పేస్ ఫోర్స్ అంచనా వేస్తోంది.

సుమారు ఒకటిన్నర టన్ను బరువున్న ఈ పరికరం చాలావరకు వాతావరణంలోనే కాలిపోతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. కొన్ని భాగాలు, అద్దాల ముక్కలు మాత్రం భూమిపై పడే అవకాశాలు ఉన్నాయని మిషన్ ముఖ్య శాస్త్రవేత్త, నాసాకు చెందిన బ్రాడ్ సెంకో తెలిపారు.

స్విఫ్ట్ అబ్జర్వేటరీ 2004 నవంబర్ 20న అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. విశ్వంలో అత్యంత శక్తిమంతమైన విస్ఫోటనాలైన గామా రే బరస్ట్స్, సూపర్‌నోవాల అన్వేషణకు దీన్ని ప్రయోగించారు. అయితే.. ఇది వేగంగా కిందికి దిగుతుండటంతో రెస్క్యూ చేసే బాధ్యతను 'కాటలిస్ట్ స్పేస్'కు నాసా అప్పగించింది. ఈ ఏడాది జులైలో ఆ సంస్థ ప్రయోగించిన 'లింక్' అనే మూడు చేతుల రోబో ప్రయోగం విఫలమై.. సెప్టెంబర్‌లో భూమిపై కూలిపోయింది.ఈ క్రమంలోనే అక్టోబర్ నాటికి పరిస్థితి మరింత దిగజారడంతో టెలిస్కోప్‌లోని వ్యవస్థలను నిలిపివేశారు. 'స్విఫ్ట్ అబ్జర్వేటరీ' తన జీవితకాలంలో 2,000కుపైగా గామా రే బరస్ట్స్, 1,400 సూపర్‌నోవాలు, అనేక తోకచుక్కలు, గ్రహశకలాలను, బ్లాక్ హోల్స్‌ను పరిశీలించింది. ఖగోళంలో ఎక్కడైనా విస్ఫోటనాలు జరుగుతున్నప్పుడు ఆ దిశగా అత్యంత వేగంగా (గ్నఅఓ్ఫశ్రీఎ)కదిలి దాన్ని కవర్ చేయడం ఈ టెలిస్కోప్ ప్రత్యేకత. అందుకే దీనికి 'స్విఫ్ట్' అనే పేరు పెట్టారు.

నత్తలా నౌకను అతుక్కొని..ఒక్కసారిగా పేలి:

భారతీయులున్న షిప్‌పై దాడిలో లింపెట్ మైన్స్..?

ఒమన్ తీరంలో దుబాయ్‌కు చెందిన పనామా జెండాతో ఉన్న ఎంటీ లూయిస్ నౌక ఇంజిన్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. అప్పుడు ఆ నౌకలో 27 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. మంటల్ని అదుపులోకి తేవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. అయితే ఈ అగ్ని ప్రమాదానికి లింపెట్ మైన్స్ కారణమని తెలుస్తోంది. ఒక చిన్న పడవలో వచ్చిన కొందరు చమురు ట్యాంకర్ ఇంజిన్ రూమ్ దిగువభాగంలో రెండు మైన్స్‌ను అమర్చి.. తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించింది. ఒమన్ తీరంలో జరిగిన ఈ దాడి ఇరాన్ పనేనని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యూఎస్-ఇరాన్ యుద్ధంలో లింపెట్ మైన్స్ ను విజయవంతంగా వాడటం ఇదే తొలిసారి అని పేర్కొన్నాయి.

లింపెట్ మైన్స్ .. నౌకాదళం ఉపయోగించే పేలుడు పదార్థాలు. ఈ మైన్స్‌ను శక్తిమంతమైన అయస్కాంతాల సహాయంతో నేరుగా నౌకలకు అంటిస్తారు. సముద్రతీరంలో బందరాళ్లను గట్టిగా అంటిపెట్టుకొని ఉండే లింపెట్ అనే సముద్రనత్తల పేరిట వీటికి ఆ పేరు వచ్చింది. ఈ మందుపాతరలు కూడా నత్తల వలే చిన్నగా, శంఖు ఆకారంలో ఉంటాయి. ఓడలను పూర్తిగా ముంచేయడం కంటే.. వాటిని ఎటూ కదలనీయకుండా నిలిపివేయడమే మైన్స్ ముఖ్య ఉద్దేశం. ఓడ ఇంజిన్ రూమ్ వెలుపలి భాగం, స్టీరింగ్ గేర్, ప్రొపెల్లర్లు ఉండే నౌక భాగాల వద్ద అమర్చుతారు.నౌకాదళానికి చెందిన ప్రత్యేక డైవర్లు రహస్యంగా శత్రునౌకల వద్దకు ఈదుకుంటూ వెళ్లి లేదా చిన్న బోట్ల సహాయంతో అక్కడకు చేరుకొని నౌకలకు అమరుస్తారు. రిమోట్ కంట్రోల్ ద్వారా లేదా అమర్చిన వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిన తర్వాత నిర్దేశించిన సమయానికి అవి పేలేలా రూపొందించారు. పశ్చిమాసియాలో 2017లో వీటిని తొలిసారి ఉపయోగించారు. తర్వాత నుంచి ట్యాంకర్లను పేల్చేందుకు వాడుతున్నారు. హర్మూజ్ జలసంధి (్రౌతీఱశీట ఽశీతీఎబఓ)లో తక్కువ ఖర్చుతో ఈ సాంకేతికతను ఉపయోగించి వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

రిజర్వాయర్లలో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్ల నిర్మాణాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఎల్‌నినో, నీటి పొదుపుపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజినీర్లతో సీతక్క శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో నేపథ్యంలో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాలకు రూ.120 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించామని, ఇతర జిల్లాల్లో తక్షణ తాగునీటి అవసరాలకు రూ. కోటి చొప్పున నిధులు వెచ్చించామని చెప్పారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దటి ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరాకు ఏర్పాట్లు చేయాలన్నారు. చేతిపంపులు, బావులు, స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని, రిజర్వాయర్లలో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

బంగాళాఖాతంలో వాయుగుండం..

మొదటిపేజీ తరువాయి

అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం రేపటికి తుపానుగా బలపడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రంలో ఉన్నతాధికారులతో వాతావరణ పరిస్థితులు, ఆర్నబ్ తుపాను అనంతరం కొనసాగుతున్న పునరుద్ధరణ పనులపై సీఎం సమీక్షించారు. మరో తుపాను ప్రభావంతో గుంటూరు దిగువన ఉన్న దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. నవంబరు 2, 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాలు, డాప్లర్ రాడార్ల ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమీక్షలో ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌తో పాటు విద్యుత్, విపత్తుల నిర్వహణ శాఖల అధికారులు, వివిధ టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా వద్దా?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలో 13కోట్ల మంది ఓట్లను తొలగించారని చెబుతున్న కాంగ్రెస్.. వాస్తవాలు ఎందుకు చెప్పడంలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి (ఖఅంష్ణుఅ =వనఎఎ) ధ్వజమెత్తారు. అందులో 2.8 కోట్ల మంది ఓటర్లు చనిపోయారు, వాటిని తొలగించాలా?వద్దా? అని ప్రశ్నించారు. దేశంలో 6.30 కోట్ల ఓటర్లు శాశ్వతంగా వలస వెళ్లారని, ఎక్కడున్నారో తెలియదని.. వాళ్లకు ఎన్నికల సంఘం నోటీసులిచ్చినా స్పందించడం లేదని తెలిపారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే 6.30 కోట్ల ఓటర్ల ఆచూకీ కనిపెట్టి ఆధారాలు సమర్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన వాళ్లను, దొంగ ఓట్లను, ఆచూకీ లేని వలస ఓట్లను ఓటర్ జాబితాలో చేర్చాలని కాంగ్రెస్ ధర్నాలు చేస్తోందా? అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాతబస్తీ, మహేశ్వరం నియోజకవర్గాల్లో 2014కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ సహా విదేశాల నుంచి అక్రమంగా వలస వచ్చిన వేల మంది ఓట్లున్నాయని, వాటిని తొలగించాలా? వద్దా? ప్రజలే ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 2004లో చనిపోతే ఆయన ఓటు ఇంకా ఉందని, ఆ ఓటును తొలగించాలా వద్దా అని మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఓడిపోతే ఈవీఎంలపైనా విష ప్రచారం చేయడం కాంగ్రెస్‌కే చెల్లిందని దుయ్యబట్టారు.

అమిత్‌షా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఏర్పాటుపై.. తెలంగాణ అమరవీరులపై అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఇక్కడికి వచ్చే అర్హత ఎక్కడిదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. నవంబరు 2న హైదరాబాద్ వస్తున్న అమిత్ షా తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం గాంధీభవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 'కేంద్ర హోంశాఖ మంత్రి స్వయంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని యాత్ర చేపడుతున్నారంటే.. ఇది మోదీ ప్రభుత్వ వైఫల్యం కాదా? ఇదే కాంగ్రెస్ సాధించిన విజయం. దేశం మొత్తం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. జనగణనలో బీసీ కులగణన అంశాన్ని డా.కె.లక్ష్మణ్, బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లాలి. తెలంగాణ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసి వేలకోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కోర్టులో విజయం సాధించడం హర్షణీయం' అని పొన్నం పేర్కొన్నారు.

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థినిని బెంగళూరు ఆసుపత్రికి తరలింపు

మొదటిపేజీ తరువాయి

అనంతపురం: రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడి అనంతపురంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని మంత్రి సత్యకుమార్ పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యులతో చర్చించి ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మంత్రి సత్యకుమార్ పర్యవేక్షణలో.. మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని ప్రత్యేక అంబులెన్స్‌లో బెంగళూరు ఆసుపత్రికి తరలించారు.అనంతపురం జిల్లా రాప్తాడులోని ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ ఉన్మాది రంపంతో దాడి చేశాడు. దీంతో ఆమె ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థిని కూడా గాయపడింది. అప్రమత్తమైన సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రాణాపాయంలో ఉన్న బాలికను చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అక్కడి నుంచి బెంగళూరుకు తరలించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

మస్కులర్ డిస్ట్రోఫీ బాధితులకు అండగా 'ఓజస్ 2026': హైదరాబాద్‌లో భారత్‌ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ అవగాహన సదస్సు

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

కండరాల క్షీణత (డ్యూషెన్ మస్కులర్ డిస్ట్రోఫీ – ణవీణ) సహా ఇతర అరుదైన జన్యుపరమైన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నడుస్తున్న 'భారత్‌ఎండీ ఫౌండేషన్' హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (×జజజ) వేదికగా 'ఓజస్ 2026' పేరిట జాతీయ అవగాహన సదస్సును నిర్వహించింది.

వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, సమగ్ర వైద్య సంరక్షణ, బాధిత కుటుంబాలకు సమాజంలో గౌరవప్రదమైన జీవనం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ప్రముఖ వైద్య నిపుణులు, జన్యు శాస్త్రవేత్తలు, కార్పొరేట్ రంగ ప్రముఖులు, విధాన నిర్ణేతలు, మీడియా ప్రతినిధులతో పాటు 60 మందికి పైగా బాధిత చిన్నారులు, వారి సంరక్షకులు ఒకే వేదికపైకి వచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ... ఇంతటి మహత్తరమైన ఆశయం కోసం అన్ని రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తెచ్చిన భారత్‌ఎండీ ఫౌండేషన్‌ను అభినందించారు. పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటున్న తల్లిదండ్రులకు ఆయన మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. సాధారణంగా పిల్లల ఆలనాపాలనా చూడటమే ఎంతో బాధ్యతతో కూడుకున్న పని అని, అలాంటిది కళ్లెదుటే బిడ్డ కండరాలు క్రమంగా క్షీణిస్తుంటే ప్రతి క్షణం ఆ బిడ్డకు ప్రాణవాయువులా నిలిచి కాపాడుకుంటున్న తల్లిదండ్రుల సహనం, త్యాగం మాటల్లో వర్ణించలేనిదని పేర్కొన్నారు. లోలోపలే కన్నీళ్లను దిగమింగుకుంటూ, బిడ్డల ముఖంలో చిరునవ్వు చూడటం కోసం కొండంత ధైర్యంతో నిలిచే తల్లిదండ్రులు నిజంగా దైవస్వరూపులని కొనియాడారు. వారి నిస్వార్థమైన ప్రేమకు, అలుపెరగని పోరాటానికి యావత్ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు.

ఈ సంక్లిష్టమైన జన్యు సమస్యను విడివిడిగా ఎదుర్కోవడం సాధ్యం కాదని, న్యూరాలజీ, పీడియాట్రిక్స్, కార్డియాలజీ, పల్మనాలజీ, ఫిజియోథెరపీ, జన్యు నిపుణులంతా ఏకతాటిపైకి



రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వీల్‌చైర్లలో ఉన్న పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు వివిధ ఆసుపత్రుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితి పోవాలని, ఒకే గొడుగు కింద అన్ని రకాల నిపుణుల సేవలు అందిస్తే కుటుంబాలకు మానసిక వేదన, శ్రమ తప్పుతాయని సూచించారు.

ఈ కార్యక్రమంలో 60 మంది చిన్నారులు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, వేదికపై పలువురు చిన్నారులకు ప్రత్యేక వీల్‌చైర్లను పంపిణీ చేశారు. ఈ వీల్‌చైర్లు కేవలం పరికరాలు మాత్రమే కాదని, ఆ చిన్నారుల ఆత్మవిశ్వాసానికి, వారి స్వతంత్ర కదలికలకు రెక్కలు తొడిగే గొప్ప సాధనాలని పేర్కొన్నారు.

ప్రజారక్షణ అంటే కేవలం నేరాల నియంత్రణే కాదని, సమాజంలోని నిస్సహాయులకు అండగా నిలవడం, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు సమాజంలో భయం లేకుండా, గౌరవంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.2

జాతీయ వైద్య కమిషన్ (చీవీజ) సభ్యులు, భారత్‌ఎండీ ఫౌండేషన్ ముఖ్య సలహాదారు డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి కీలకోపన్యాసం చేస్తూ... దేశంలో అరుదైన వ్యాధులకు స్థిరమైన, సమీకృత వ్యవస్థను నిర్మించడానికి పటిష్టమైన ప్రభుత్వ విధానాల అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందస్తు జన్యు నిర్ధారణ, సరసమైన ధరల్లో చికిత్సలు, సమగ్ర సంరక్షణ, పునరావాసం అందించేలా తెలంగాణ ప్రభుత్వం ఒక సమగ్రమైన 'రాష్ట్ర అరుదైన వ్యాధుల విధానం' రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా ఆయన 'డ్యూషెన్ మస్కులర్ డిస్ట్రోఫీ కేర్ గైడ్' తెలుగు అనువాదాన్ని ఆవిష్కరించారు. స్థానిక భాషలో వెలువడిన ఈ పుస్తకం ద్వారా వ్యాధి లక్షణాలు, గృహ సంరక్షణ, అత్యవసర చికిత్సలు, వ్యాయామాల గురించి బాధిత కుటుంబాలకు పూర్తి అవగాహన లభిస్తుందని పేర్కొన్నారు.

బాధిత తల్లిదండ్రులే ఒకటై 2022లో స్థాపించిన భారత్‌ఎండీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మురళి మాట్లాడుతూ... "నివారణ, నిర్వహణ, సంరక్షణ, నయం చేయడం" అనే నాలుగు స్తంభాలపై తమ సంస్థ పనిచేస్తోందని, దేశవ్యాప్తంగా 100 న్యూరో మస్కులర్ క్లినిక్‌ల (చీవీజ)ను ఏర్పాటు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు.

ఈ సదస్సులో డాక్టర్ బి. విజయలక్ష్మి, డాక్టర్ గిరిరాజ్ రతన్ చండక్ జన్యు పరీక్షలు–కౌన్సిలింగ్ అంశాలపై, డాక్టర్ లోకేశ్ లింగప్ప పీడియాట్రిక్ మల్టీడిసిప్లినరీ చికిత్సలపై, డాక్టర్ సురేశ్ బి. పోడ అత్యాధునిక సాంకేతికతలపై, డాక్టర్ రఘు వి. మలపాక వనరుల సమీకరణపై ప్రసంగించారు. బాధిత కుటుంబాల కోసం కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్సార్ (జూ=) నిధులను కేటాయించాలని ఈవై (జ్) మేనేజింగ్ పార్టనర్ జయేష్ సంఘ్వీ కోరగా, ప్రజల్లో మరింత చైతన్యం తేవడానికి డిజిటల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించాలని సిగ్నేచర్ స్టూడియోస్ ఎండీ మహేంద్ర కుమార్ సూచించారు. "సేవలు–సదుపాయాలు అందుబాటులోకి వచ్చినప్పుడే జీవితాల్లో నిజమైన మార్పు సాధ్యం" అనే సందేశంతో, మస్కులర్ డిస్ట్రోఫీ బాధితులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించేలా ప్రభుత్వం, వైద్యులు, కార్పొరేట్ సంస్థలు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మరిన్ని వివరాలకు:
భారత్‌ఎండీ ఫౌండేషన్ (దీవీణఖీ)
ఫోన్: +91 96424 11227
వెబ్‌సైట్: www.bharathmd.org
ఈమెయిల్: contact@bharathmd.org

అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఉంటే అది రేవంత్ రెడ్డికే వస్తుంది

మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఉంటే అది రేవంత్ రెడ్డికే వస్తుందన్నారు
లిఅబద్ధానికి అంగీ లాగు తొడిగితే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కే ఉంటదనీ
వంటంతా మేము వండితే, చివర్లో గంట తిప్పి నేనే వండినా అంటున్నడనీ
ఇది ఓట్ చోరీ కాదు, పక్కా క్రెడిట్ చోరీ
జడ్జిమెంట్ కాపీ చేతికి రాకముందే మియాపూర్ భూములు అమ్మమని కలెక్టర్‌ను పరుగులు పెట్టిస్తున్నడనీ ఆరోపించారు
ఎవరి దగ్గర అడ్వాన్సులు తీసుకున్నవ్ రేవంత్ రెడ్డి?
మంచిరేవుల గ్రేహౌండ్స్ భూమి కేసు 2010లో కాంగ్రెస్ హయాంలో ఓడిపోయిందనీ గుర్తు చేశారు
నాడు ఏజీని కోర్టుకు పంపకుండా చిన్న జీపీని పంపి ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా తీర్పు తెచ్చారు
2017 మే 19న కేసీఆర్ ఆదేశాలతో దేశంలోని అత్యుత్తమ న్యాయవాదులను నియమించాం
2021 డిసెంబర్ 31న హైకోర్టు డివిజన్ బెంచ్‌లో బీఆర్ఎస్ విజయం అన్నారు
2023 ఆగస్టు 1న సుప్రీంకోర్టులో 142 ఎకరాలు ప్రభుత్వానివేనని తుది తీర్పు అప్పుడు ఉన్నది కేసీఆర్ ప్రభుత్వమే
కాంగ్రెస్ ఓడిపోయిన భూమిని గెలిపించింది మేము, నిందలు మాత్రం మాపైనే అని
30 ఏళ్ల గ్రేహౌండ్స్ ప్రహరీ గోడను రాత్రికి రాత్రే కూల్చేశారు
రెండు రోజుల్లో లోపలికి కొత్త గోడ కట్టారు టెండర్ ఎవరిచ్చారు?
10 ఎకరాల 10 గుంటల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు వదిలేశారు
గండిపేట ఎస్ఆర్ఓలో డాక్యుమెంట్ నం. 8886/2026 జీరో వాల్యూ రిజిస్ట్రేషన్
మార్కెట్ విలువ రూ. 45.39 కోట్లు, కన్సిడరేషన్ వాల్యూ సున్నా అని పేర్కొన్నారు
7.5 శాతం రిజిస్ట్రేషన్ ఫీజులో ఒక్క రూపాయి కూడా కట్టలేదు
డ్రీమ్ వ్యాలీ సంతోష్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్, వెంటనే మరో 20 రిజిస్ట్రేషన్లు అని
ఎకరం రూ. 100 కోట్లు పలికే చోట రూ. 1,000 కోట్ల ప్రభుత్వ ఆస్తి కొల్లగొట్టారు
భూభారతిలో ఈ రోజుకూ ఆ భూమి గ్రేహౌండ్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ పేరు మీదే ఉందన్నారు
ముఖ్యమంత్రి కనుసన్నల్లో కాకపోతే గ్రేహౌండ్స్ గోడ కూల్చే దమ్ము ఎవరికుంటుంది?
ఫైరింగ్ రేంజ్ కోసం సేకరించిన మరో 10 ఎకరాల నోటిఫికేషన్ రద్దు అప్పీల్‌కు వెళ్లలేదనీ
జడ్జి పేరా 134లో కొత్త నోటిఫికేషన్ ఇవ్వొచ్చని రాసినా మూడు నెలలుగా కదలిక లేదు
మంచిరేవులలో మొత్తంగా రూ. 2,000 కోట్ల కుంభకోణం
గోల్డ్‌స్టోన్ ప్రసాద్ సోదరుడిని జైలుకు పంపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని
రిజిస్ట్రేషన్ చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను అదే రోజు కేసీఆర్ సస్పెండ్ చేశారు
2016 జూన్ 1న జీవో 45తో జాగీర్ అబాలిషన్ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించాం అని గుర్తు చేశారు
మియాపూర్ కేసు సుప్రీంకోర్టులో 192 సార్లు విచారణకు వచ్చింది
అందులో 86 సార్లు వాదించింది బీఆర్ఎస్ నియమించిన వైద్యనాథన్ గారే
కాంగ్రెస్ వచ్చాక జరిగింది కేవలం 11 విచారణలు మాత్రమే
మియాపూర్ తీర్పుకు పునాది 2023లో మేము గెలిచిన ట్రినిటీ తీర్పులోని పేరా 93
భూపాలపల్లి అటవీ భూముల కేసును టీడీపీ, కాంగ్రెస్ 20 ఏళ్లు పట్టించుకోలేదు
2021లో అక్రమార్కులను అరెస్టు చేసి జైలుకు పంపింది కేసీఆర్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు
భూమి కట్టబెట్టే ఉద్దేశమే ఉంటే వాళ్లను ఎందుకు అరెస్టు చేస్తాం?
ూూూ 6937/2021 దాఖలు చేసి మూడేళ్లు పోరాడింది బీఆర్ఎస్
2024 ఏప్రిల్ 18న తీర్పు అధికారంలోకి వచ్చి మూడు నెలలకే రేవంత్ గెలిచాడా?
ఐఎంజీ బిల్లీరావుకు ఎకరం రూ. 50 వేలకు 850 ఎకరాలు కట్టబెట్టింది చంద్రబాబే అని
ఆనాడు ఆ టీడీపీ ముఠాలో రేవంత్ రెడ్డి భాగస్వామి కాదా?
ఐఎంజీ కేసులో 9 ఏళ్లు పోరాడింది బీఆర్ఎస్, తీర్పు వచ్చింది 2024 మార్చి 7న
అప్పటికి రాష్ట్రంలో న్యాయశాఖ మంత్రి ఎవరో కూడా తెలియదు
కంచ గచ్చిబౌలిలో చెట్లు నరికి జింకలను ఆగం చేసినందుకు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు
400 ఎకరాల యూనివర్సిటీ భూమిని బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టారు
రూ. 10 వేల కోట్ల అప్పు కోసం ముంబై బ్రోకర్‌కు రూ. 400 కోట్ల కమిషన్
దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు రేవంత్ రెడ్డి హరీశ్ రావు సవాల్. విసిరారు

లక్షన్నర కోట్ల రూపాయల విలువైన భూములు తానే కాపాడాను అని తుపాకీ రాముడి ముచ్చట్లు

బీ ఆర్ ఎస్ ఎల్పీ విప్ కె.పి.వివేకానంద

హైదరాబాదు అక్టోబర్ 31 జన తెలంగాణ

హెడ్ లైన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎడ్డి మాటలు మాట్లాడుతున్నాడనీ తెలిపారు
అన్నం తినేవాడు ఎవడైనా ఇన్ని అబద్దాలు మాట్లాడడు
లక్షన్నర కోట్ల రూపాయల విలువైన భూములు తానే కాపాడాను అని తుపాకీ రాముడి ముచ్చట్లు చెబుతున్నాడనీ
కేసీఆర్ పదేళ్ల పాటు మంచి లాయర్లను పెట్టి కొట్లాడకపోతే ఈ తీర్పులు వచ్చేవి కావు
విత్తనాలు కేసీఆర్ టైమ్ లో వేస్తే ఫలాలు ఇపుడు వస్తున్నాయన్నారు
కబ్జాలకు బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని అందరికీ తెలుసు అని
సీఎం సీటులో ఉండి ఏ సాక్ష్యాధారాలు లేకుండా అడ్డదిడ్డంగా అబద్దాలు ఆడుతున్నాడు కేసీఆర్ కస్టపడి కాపాడిన భూములను కారు చౌకగా కట్టబెడుతున్నాడు రేవంత్ రెడ్డి అని
మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు కాపీలు రాకముందే సీఎం రేవంత్ రెడ్డి హడావుడి చేశారు
మియాపూర్ భూములు అమ్ముతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు
ఆ భూములకు సీఎం రేవంత్ రెడ్డి అడ్వాన్స్ తీసుకున్నారా అనే అనుమానం కలుగుతోందనీ ఆరోపించారు
రేవంత్ రెడ్డి ఎడ్డి,గుడ్డి మాటలు మాట్లాడారు
రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్తున్నారు



1994 లో రంగులు వేసుకునే రేవంత్ రెడ్డి ఇప్పుడు మియాపూర్ భూముల గురించి నేనే పోరాటం చేశాను అని అంటున్నారు ఇది విడ్డూరమని అన్నారు
రేవంత్ రెడ్డికి భూముల అమ్మకం తప్ప ఏం తెలియదనీ
రేవంత్ రెడ్డి తన కుటుంబ సంక్షేమం కోసం పని చేస్తున్నారనీ
మెట్రో భూములు కాజేయాలని రేవంత్ రెడ్డి కుట్ర చేశారు
హిల్ట్ పాలసీతో భూ దందాకు తెరలేపారు
భూముల అమ్మకాలపై బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరిపిస్తాము
రేవంత్ రెడ్డి 25 శాతం కమీషన్లు తీసుకుని భూములు అమ్ముతున్నారనీ ఆరోపించారు
కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు కట్టడం ఈ సన్నాసులు,దద్దమ్మలతో అవుతుందా...?
రేవంత్ రెడ్డి కబ్జాలకు,భూ దందాలకు ఆర్టీఐలకు,బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్
ప్రభుత్వ ఆస్తులు అమ్మి పరిపాలన చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం
రేవంత్ రెడ్డి అక్రమాలు అన్ని బయటకు తీస్తామని పేర్కొన్నారు
ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
సీఎంలు అందరి కంటే నేనే గొప్ప అని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారనీ అన్నారు
ఎన్టీఆర్,చంద్రబాబు,వైఎస్ఆర్,కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి గొప్ప అని తానే స్వయంగా చెప్పుకుంటున్నారన్నారు
అబద్దాలు చెప్పడంలో,కుటుంబ సభ్యులకు భూములు కేటాయించడంలో రేవంత్ రెడ్డి గొప్పోడనీ
రేవంత్ రెడ్డి తనకు తానే గొప్ప వాడినని ఊహించుకుంటున్నారు
రేవంత్ రెడ్డి అతిశయ భ్రమ అనే వ్యాధి తో భాదపడుతున్నారు
రేవంత్ రెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు
కేబీఆర్ పార్క్ చుట్టూ తవ్వకాలు చేపట్టి అర్దాంతరంగా పనులు బంద్ చేశారు
రేవంత్ రెడ్డి తన చుట్టూ ఉన్న జోకర్లతో మాట్లాడించాలి
రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలనీ
రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి
కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మియాపూర్ భూముల కోసం లాయర్లను పెట్టి కొట్లాడారు
ఇప్పుడు జడ్జిమెంట్ రాగానే రవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకుంటున్నారనీ మండిపడ్డారు

దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్య మానవ వనరులే కీలకం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ.. ఉపాధి కల్పనే లక్ష్యం
డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జాతీయ సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 31 జన తెలంగాణ

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, సాంకేతిక పరిజ్ఞానం కీలకమని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

డాక్టర్ మర్రి చెన్నరెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు' అనే అంశంపై జరిగిన చర్చల్లో భాగంగా దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన అంశాలను వివరించారు.

దేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాలంటే అభివృద్ధి అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు చేరాలని మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి అంటే కేవలం స్థూల దేశీయోత్పత్తి పెరగడం మాత్రమే కాదని, ప్రజలకు మెరుగైన ఆదాయం, యువతకు ఉపాధి, ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూరడంతోపాటు సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని నిధులు అందుబాటులోకి రావడమని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఏటా 8 శాతం స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో మార్పులు వస్తున్నాయని, ఈ పరిణామాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, ఇందుకోసం దాదాపు రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో మరో 54 ఏటీసీలను వచ్చే ఏడాది నాటికి ప్రారంభిస్తామని తెలిపారు.

పరిశ్రమలకు ఏ నైపుణ్యాలు అవసరమో వాటిని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ పాఠ్యప్రణాళిక రూపొందించామని తెలిపారు. పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి, వారి అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించడంతో పాటు బోధనా సిబ్బందికి కూడా ఆధునిక సాంకేతికతపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. గతంలో విద్యాసంస్థల్లో అందించే శిక్షణకు, పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమన్నారు.

జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్ పెరుగుతోందని మంత్రి వివరించారు. ఆయా దేశాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాటు స్థానిక భాష, పని సంస్కృతి, క్రమశిక్షణపై యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో పనిచేసే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత సిద్ధం కావాలని సూచించారు.

విదేశీ ఉద్యోగాల ద్వారా యువతకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు, వారు స్వదేశానికి పంపే నగదు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతుందని అన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు సాధించే భారతీయుల సంఖ్య పెరిగితే అంతర్జాతీయంగా దేశానికి ఉన్న ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా బలోపేతమవుతాయని తెలిపారు.

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకే నైపుణ్యంతో కొనసాగడం సాధ్యం కాదని, యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. నిరంతరం చదవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, తమ వృత్తిపరమైన సామర్థ్యాలను పెంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఈ లక్షణాలను పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.

ఐదు దశాబ్దాలుగా మానవ వనరుల అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థను మంత్రి అభినందించారు. ఇలాంటి సంస్థలు మరిన్ని ఏర్పడాలని, పరిశోధన, విజ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. దేశం, సమాజం, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

రియల్ ఎస్టేట్ రంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం.. విద్యుత్ కనెక్షన్లలో పూర్తి పారదర్శకత

11 కేవీ హెచ్‌టీ కనెక్షన్లకు కేవీఏకు రూ.4,078 ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీ
గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడిదారులకు పారదర్శక, సరళమైన విద్యుత్ సేవలు -- ౨+ూాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్



హైదరాబాద్, అక్టోబర్ 31 జన తెలంగాణ

రియల్ ఎస్టేట్, నిర్మాణ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోందని ౨+ూాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియలో పూర్తి పారదర్శకత, ఏకరూపత, సరళీకరణకు సంస్థ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

అక్టోబర్ 30న బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో నిర్వహించిన జ=జుణూ× హైదరాబాద్ నెలవారీ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన, ౨+జు=జ రెగ్యులేషన్ నం. 07 ఆఫ్ 2026 ద్వారా అమల్లోకి వచ్చిన 11 కేవీ హెచ్‌టీ కనెక్షన్ల ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీల విధానాన్ని వివరించారు.

ఈ విధానం ప్రకారం అర్హత కలిగిన 11 కేవీ హెచ్‌టీ కొత్త కనెక్షన్లు, అదనపు లోడ్ దరఖాస్తులకు కాంట్రాక్టెడ్ డిమాండ్‌పై కేవీఏకు రూ.4,078 చొప్పున ఓవర్‌హెడ్ సర్వీస్ లైన్ ఛార్జీ వర్తిస్తుంది. ప్రస్తుత 11 కేవీ నెట్‌వర్క్ నుంచి ఒక కిలోమీటరు పరిధిలోపు కామన్ ఫీడర్ ద్వారా ఓవర్‌హెడ్ లైన్‌తో సరఫరా పొందే కనెక్షన్లకు ఈ విధానం వర్తిస్తుంది.

ఈ ఏకరీతి విధానం వల్ల సర్వీస్ లైన్ ఛార్జీల విషయంలో ముందస్తు స్పష్టత లభించడంతో పాటు, వ్యక్తిగత అంచనాలపై ఆధారపడే విధానానికి బదులుగా నిర్ణీత ఛార్జీలతో పూర్తి పారదర్శకత ఏర్పడుతుందని తెలిపారు.

తెలంగాణలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే అంతర్జాతీయ పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలకు రాష్ట్రంలోని పారదర్శకమైన విద్యుత్ సేవలు, సరళమైన విధానాలు మరింత భరోసా కల్పిస్తాయని సీఎండీ పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో విద్యుత్ పంపిణీ సంస్థలు కీలక భాగస్వాములుగా పనిచేస్తున్నాయని తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు...

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తుంది అనవసర రాద్ధాంతమే.
కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయండి.
బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి..

కరీంనగర్ అక్టోబర్ 31 జన తెలంగాణ

ఓటమి భయంతో అలమటిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఉనికిని చాటుకోవడానికే నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో నిరసన రాజకీయ డ్రామా మొదలుపెట్టిందని , రాజ్యాంగ పరిరక్షణ పేరిట , ఎన్నికల సంఘం , ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తున్నది అనవసర రాద్ధాంతమేనని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఘాటుగా విమర్శించారు. నంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, మహిళా ప్రజా ప్రతినిధులు , ముఖ్య నేతల తో సన్నాక సమావేశం కరీంనగర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని అతిథి హోటల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ స్వతంత్ర రాజ్యాంగ సంస్థలైన కేంద్ర ఎన్నికల సంఘం పై బురదజల్లుతూ, రాజ్యాంగం ప్రమాదంలో ఉందనే నిరాధార ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా నవంబర్ 1న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో తలపెట్టిన నిరసన కార్యక్రమం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్య వైఖరి, ఆయన రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు

"పోలీసులకు, లాఠీలకు భయపడకండి" అంటూ లోక్సభ



ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ ప్రజలను, కార్యకర్తలను రెచ్చగొట్టడం ఉసికొల్పేలా మాట్లాడటమే కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగని శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ లు మాట్లాడుతూప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను దిగజార్చేందుకు "ఓట్ల చోరీ", ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రాజ్యాంగ వ్యవస్థల పట్ల కాంగ్రెస్కు ఉన్న అపనమ్మకాన్ని మళ్లీ బయటపెట్టుకుందన్నారు.

చట్టబద్ధమైన సవరణలకు, ఈవీఎం సంస్కరణలకు చట్టసభల్లో చర్చించాల్సిన విపక్షం, వీధుల్లో నిరసనలు చేస్తూ అశాంతిని సృష్టించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. పండుగల సీజన్ కొనసాగుతున్న సమయంలో రామ్లీలా మైదానంలో 10 లక్షల మందితో భారీ ర్యాలీ నిర్వహించడం వల్ల పాత, కొత్త ఢిల్లీ వ్యాపారాలు దెబ్బతింటాయని, రద్దీతో కోట్లాది రూపాయల వ్యాపారం నిలిచిపోతుందని ఢిల్లీ వ్యాపార సంఘాలు సోనియా గాంధీకి లేఖ రాసినప్పటికీ కాంగ్రెస్ స్పందించకపోవడం దారుణమని, ప్రజల, వ్యాపారుల శ్రేయస్సు కంటే తమ రాజకీయ లబ్ధే ముఖ్యాంశమని కాంగ్రెస్ నిరూపించిందనే విషయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, ఇటీవల పలు రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందన్నారు. అందుకే కాంగ్రెస్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తుందని , ఎన్నికల వ్యవస్థపై అపనమ్మకం కలిగించి ఓటమికి ముందస్తు సాకులు వెతుక్కునే ప్రయత్నం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రధానంగారాహుల్ గాంధీ ఒక "అరాచక శక్తిగా" మారి దేశ ప్రతిష్టను, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీస్తున్నారని, ఎన్నికల్లో గెలవలేక ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం , ఎస్ ఐ ఆర్ ల పై కాంగ్రెస్ వివాదాలను లేవనెత్తి నిరసనలు చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం లాంటిదన్నారు.కాంగ్రెస్ చేపట్టిన "నవంబర్ 1 రామ్లీలా నిరసన" రాజ్యాంగ పరిరక్షణ కోసం కాదని, కాంగ్రెస్ రాజకీయ క్రీడలో భాగమని స్పష్టం చేశారు . దేశంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను , అరాచక పద్ధతులను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలు ,యువత , మహిళలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, ,సర్పంచ్ లు వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

ఛలో ఢిల్లీకి పెద్ద ఎత్తున ప్రజా ఆదరణ

ఓటు హక్కును హరించే కుట్రలను ప్రజాస్వామ్యవాదులు సహించరు
రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్త పోరాటం
ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజాస్వామ్య పోరాటం ఆగదు
భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్:లిఅక్టోబర్ 31 జన తెలంగాణ

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, దేశంలో ఓటర్ల హక్కులను పరిరక్షించాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ఛలో ఢిల్లీ నిరసన కార్యక్రమానికి దేశవ్యాప్తంగా భారీ స్పందన లభిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే సంకల్పంతో దేశ నలుమూలల నుంచి ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివస్తున్నారని తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపు కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చుతామన్న బీజేపీ నేతల ఆలోచనలను గతంలో దేశ ప్రజలు తమ ఓటుతో తిప్పికొట్టారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఇప్పుడు ఎన్నికల



వ్యవస్థను ప్రభావితం చేయడం ద్వారా తిరిగి అధికారాన్ని నిలబెట్టుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయాలని చూస్తోందని ఆరోపించారు.

ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఆ హక్కును బలహీనపరిచే లేదా హరించే ఎలాంటి కుట్రలనైనా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ప్రజల ఓటు విలువను కాపాడటమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ నాయకత్వంలో మరో సత్యాగ్రహ పోరాటం

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సత్యాగ్రహ మార్గంలో పోరాటం సాగించారని మంత్రి గుర్తుచేశారు. నాడు గాంధీజీ నాయకత్వంలో సాగిన స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితోనే నేడు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పోరాటానికి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ పోరాటం కాదని, దేశ భవిష్యత్తును, పౌరుల హక్కులను కాపాడే ప్రతి ఒక్కరి పోరాటమని పేర్కొన్నారు.

ప్రజల వెల్లువను చూసి కేంద్రం భయపడుతోంది

ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో జరిగే నిరసన కార్యక్రమానికి తరలిరావాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రజలు ఢిల్లీ బాట పట్టారని మంత్రి తెలిపారు. ఈ ప్రజా ఉద్యమానికి వస్తున్న స్పందనను చూసి భయపడిన కేంద్ర ప్రభుత్వం, నిరసనకారులు ఢిల్లీ చేరకుండా రవాణా సదుపాయాలకు ఆటంకాలు కల్పిస్తూ, నిర్బంధాలకు పాల్పడుతోందని విమర్శించారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని రైళ్లను ఆపగలరేమో కానీ, ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలను, రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పోరాటాన్ని ఎవరూ ఆపలేరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు, నిర్బంధాలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత నెలకొని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

ఫాక్స్ సాగర్ పునరుద్ధరణకు అడుగులు

చెరువు పరిసరాల్లో పరిశుభ్ర కార్యక్రమాలు
దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశం
సీఎం శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు

హైదరాబాద్, అక్టోబర్ 31 జన తెలంగాణ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ప్రాంతంలో ఉన్న ఫాక్స్ సాగర్ చెరువు పునరుద్ధరణ పనులకు అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈ పనులను త్వరలో ప్రారంభించనున్న నేపథ్యంలో హైడ్రా అక్కడ ఏర్పాట్లలో నిమగ్నమైంది. శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన విషయం విధితమే. హైడ్రా కమిషనర్ ఆదేశాల ప్రకారం అధికారులు అక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం చెరువు కట్టపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. అలాగే ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను తరలిస్తున్నారు. ముళ్ల కంపలను తొలగించి కట్ట స్వరూపం కనిపించేలా చర్యలు



తీసుకుంటున్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ చెరువుకు పూర్వ వైభవం తీసుకు రావాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు ఈ పనులు జరుగుతున్నాయి. చెరువు సహజ లక్షణాలన్నీ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోనున్నారు.

ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశం..

ఫాక్స్ సాగర్ కట్టను ఆక్రమించి నిర్మించిన పలు ఆలయాల కమిటీ ప్రతినిధులతో కూడా హైడ్రా, పోలీస్ అధికారులు సమావేశమయ్యారు. కట్టను బలోపేతం చేయనున్న దృష్ట్యా ఆలయాలన్నిటీని సురక్షిత ప్రాంతానికి తరలించే ప్రతిపాదనలపై చర్చించారు. 22కు పైగా ఉన్న ఆలయాలను ఒకే చోటకు చేర్చి... గుడుల సముదాయం మాదిరి నిర్మించాలనే ఆలోచనను ఆలయ కమిటీ ప్రతినిధుల ముందుంచారు. త్వరలోనే ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి అభిప్రాయాలను తెలుసుకునేందుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారితో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఒకప్పటి తాగు, సాగు నీటి అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించిన ఈ చెరువుకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో చెరువును అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైడ్రా ఏసీపీ పి. తిరుమల్ కుత్బుల్లాపూర్ ఏసీపీ శంకర్రెడ్డి గారితో పాటు.. హైడ్రా, పోలీసు అధికారులు ఆలయ కమిటీ ప్రతినిధులతో సమావేశమైనవారిలో ఉన్నారు. అక్కడ చెరువు పునరుద్ధరణ పనుల శంకుస్థాపన పనులను పర్యవేక్షించారు.

కూకట్పల్లిలో భారీగా ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం

కూకట్పల్లి అక్టోబర్ 31 జన తెలంగాణ

కూకట్పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్లో ఉమ్మడి హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ జిల్లాల ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గారి విజయాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో భారీ ఎత్తున గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్లు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో కనిపించిన ఉత్సాహం, విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ పట్ల వారికున్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది.

కాంగ్రెస్ నాయకులు

రంగమోహన్, నలినీకాంత్, రవి, కళ్యాణ్, రమణల



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఓటర్లతో సమన్వయం చేసుకుంటూ ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరో ముందడుగు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల అభివృద్ధి, సంక్షేమం, అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, తూము మనోజ్ కుమార్, ఇజాజ్, రమణ, అస్లాం, ఫణీందర్ నవాజ్, సల్మాన్ పాషా, లక్ష్మణ్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ అక్టోబర్ 31 జన తెలంగాణ



సికింద్రాబాద్ కంటోన్మెంట్:
వార్డు 2 పరిధిలో రసూల్ పురలో పలు బస్తి వాసులతో సమావేశమై హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ ఎన్రోల్మెంట్పై అవగాహన కల్పించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సదర్ సమ్మేళనానికి మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆహ్వానం

నవంబర్ 4న హైదరాబాద్లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన ఉత్సవాలు



హైదరాబాద్, అక్టోబర్ 31 జన తెలంగాణ

శ్రీకృష్ణ సదర్ సమ్మేళన ఉత్సవాలకు శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆహ్వానించారు. శనివారం మంత్రిని కలిసి సదర్ వేడుకల ఆహ్వాన పత్రికను అందజేశారు.

యాదవ సామాజిక వర్గానికి చెందిన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ సదర్ సమ్మేళన ఉత్సవాలను ఘనంగా నవంబర్ 4న లోయర్ ట్యాంక్బండ్లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ వేడుకలకు హాజరై ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని సాదరంగా ఆహ్వానించారు.

ఘనంగా సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జయంతి



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్, అక్టోబర్ 31 జన తెలంగాణ

స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన దార్శనిక నాయకుడు, భారతరత్న సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జయంతి వేడుకలు హైడ్రా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆ మహనీయుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "సర్దార్ వల్లభ్బాయ్ పటేల్ గారి దూరదృష్టి, నిబద్ధత, దేశభక్తి నేటి తరాలకు ఎంతో స్ఫూర్తి అని ఈ సందర్భంగా కొనియాడారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య అడిషనల్ కమిషనర్లు ఆర్. సుదర్శన్ డి. ఆనంద్కుమార్ గారితో పాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

536 గ్రాముల పప్పిస్తా పట్టివేత..

రెండు బైకులను స్వాధీనం.
ఇద్దరి వ్యక్తులను అరెస్ట్.

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

చింతల్ షాపూర్ నగర మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు బైకులపై అమ్మకాలు జరుపుతున్న పప్పిస్తా ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం బి సి ఐ గణపతి రెడ్డి సిబ్బంది కలిసి పట్టుకున్నారు. ఓం ప్రకాష్ చనగల్ (29), రాజేందర్ (32) అనే ఇద్దరు కార్పెంటర్లకు వద్ద 536 గ్రాముల పప్పిస్తా పట్టుకున్నారు.



నిందితుల వద్ద ఉన్న రెండు బైకులను స్వాధీనం చేసుకొని, పంపిస్తా తో పాటు నిందితులను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ గణపతి రెడ్డి తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

అడవి పందుల నుంచి పంటను రక్షించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె.. ఇద్దరు యువకుల మృతి

విద్యుత్ ప్రవహించే +× వైర్లతో కంచెలు ఏర్పాటు చేయవద్దని ప్రజలకు ంఒ్రాణజూ విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 31: జన తెలంగాణ

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం,

చిల్కూరు సెక్షన్ పరిధిలోని పెద్దమంగళారం గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున సుమారు 1 గంట సమయంలో విషాదకర విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. బోలెంచెరువు పెంటారెడ్డికి సంబంధించిన సర్వే నంబర్ 330లో జరిగిన ఈ ప్రమాదంలో సుమారు 20 ఏళ్ల వయస్సు కలిగిన ఇద్దరు యువకులు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు.

ప్రమాదానికి గల కారణాలు:

రైతు తన వరి పంటను అడవి పందుల బారి నుంచి రక్షించుకునేందుకు పొలం చుట్టూ +× వైర్‌తో కంచె ఏర్పాటు చేశాడు. అయితే ఆ కంచెకు విద్యుత్ సరఫరా కావడంతో, అటుగా వెళ్లిన ఇద్దరు యువకులు విద్యుత్ ప్రవహిస్తున్న +×



వైర్‌ను తాకి విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయారు.

విద్యుత్ భద్రతపై ంఒ్రాణజూ విజ్ఞప్తి:

ఈ దురదృష్టకర ఘటన నేపథ్యంలో ంఒ్రాణజూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తోంది. పంటలను అడవి జంతువుల నుంచి రక్షించుకునే పేరుతో పొలాల చుట్టూ విద్యుత్ ప్రవహించే +× వైర్లు లేదా ఇతర విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయడం అత్యంత ప్రమాదకరం. ఇలాంటి చర్యల వల్ల రైతులతో పాటు అటుగా వెళ్లే అమాయక ప్రజలు, పశువుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుంది.

ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన విద్యుత్ భద్రతా సూచనలు:

పంటల రక్షణ కోసం పొలాల చుట్టూ విద్యుత్ ప్రవహించే +× వైర్లు లేదా విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయవద్దు.

– ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడి ఉన్నా, వేలాడుతున్నా వాటిని పొరపాటున కూడా తాకవద్దు.

–కిందపడిన విద్యుత్ తీగలను తొలగించడానికి లేదా పక్కకు జరపడానికి ప్రయత్నించవద్దు.

– విద్యుత్ ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించండి.

– విద్యుత్ భద్రతపై పిల్లలు, కుటుంబ సభ్యులు, గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించండి.

సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా టీజీఎస్‌పీడీసీఎల్‌లో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ

దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతిజ్ఞ చేసిన అధికారులు, ఉద్యోగులు





హైదరాబాద్, అక్టోబర్ 31: జన తెలంగాణ

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని టీజీఎస్‌పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం, మింట్ కాంపౌండ్‌లో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవం (ఝంట్టీఅఝ జుస్ఝి ణఅఝుం) నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు ప్రధాన సమావేశ మందిరంలో డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటంతో పాటు జాతీయ భావనను ప్రజల్లో విస్తరించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, డైరెక్టర్ (కమర్షియల్) సి.హెచ్. చక్రపాణి, డైరెక్టర్ (ఫైనాన్స్) పి. కృష్ణారెడ్డి, సీఎవో పి. నారాయణతో పాటు ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం

11 ఎస్టీపీల ప్రారంభం

తొలివిడతలో 11 ఎస్టీపీల నుంచి 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా

నగరవ్యాప్తంగా సేవల విస్తరణకు ప్రత్యేక ఏర్పాట్లు

గ్రీన్ వాటర్ సరఫరాకు 100 ప్రైవేట్ ట్యాంకర్ల నమోదు

ప్రభుత్వ శాఖలు, పార్కులు, గ్రీనరీ అవసరాలకు తొలి ప్రాధాన్యం

ఎస్టీపీల వారీగా ప్రత్యేక అధికారుల నియామకం

తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యం: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

హైదరాబాద్ నగరంలో నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు ప్రారంభం కానున్నాయి. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని తాగేతర అవసరాలకు వినియోగించేందుకు జలమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తొలివిడతలో నగరంలోని 10 ఎస్టీపీల నుంచి 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలను ప్రారంభించనుంది. అనంతరం అన్ని డివిజన్ల పరిధిలో ఈ సేవలను విస్తరించేందుకు చర్యలు చేపట్టింది.

రాబోయే ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించడం, శుద్ధి చేసిన నీటి



పునర్వినియోగాన్ని పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ శాఖలు, పార్కులు, గ్రీనరీ నిర్వహణకు తొలి ప్రాధాన్యం ఇస్తూ నిర్మాణ రంగం, పరిశ్రమలు, ఇతర తాగేతర అవసరాలకు గ్రీన్ వాటర్ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.

11 ఎస్టీపీల నుంచి సేవలు ప్రారంభం:

నవంబర్ 1న అత్తాపూర్‌లో 5, అంబర్‌పేట్‌లో 3, మీరాలంలో 2, నాగోల్‌లో 2, ముల్కత్వ చెరువు వద్ద 2, కోకాపేట్‌లో 1, గోపన్‌పల్లిలో 1, లింగంకుంటలో 1, నల్లచెరువు వద్ద 2 హుస్సేన్ సాగర్ ఎస్టీపీ వద్ద 2, సరూర్ నగర్ చొప్పున మొత్తం 21 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను ప్రారంభించనున్నారు.

100 ప్రైవేట్ ట్యాంకర్ల నమోదు:

గ్రీన్ వాటర్ సరఫరా కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఇప్పటివరకు సుమారు 100 ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లు జలమండలి వద్ద నమోదు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటి ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను దశలవారీగా విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల నిర్వహణ కోసం ఎస్టీపీల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారు. వీరు ఫిల్లింగ్ పాయింట్ల నిర్వహణ, ట్యాంకర్ల కేటాయింపు, నీటి నాణ్యత, సరఫరా కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. గ్రీన్ వాటర్ సరఫరా చేసే ప్రతి ట్యాంకర్ తప్పనిసరిగా ఆకుపచ్చ రంగులో ఉండాలని, జలమండలి నిర్దేశించిన నమూనా ప్రకారం ప్రత్యేక బ్రాండింగ్ చేయాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. ప్రతి ట్యాంకర్‌పై ‘ఫూా ంఒ్రాణజూ జూణజూ జూణజూ= -- చీూ ఖీూ= ణ=×చీఖ×చీ+’ అనే హెచ్చరికను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

నీటి పొదుపునకు ప్రాధాన్యం:

తాగునీటిని తాగడానికి, గృహ అవసరాలకు మాత్రమే వినియోగించి, నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకం, ఇతర తాగేతర అవసరాలకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలను సద్వినియోగం చేసుకుని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరింది.

ఆర్టీసీ బస్ భవన్‌లో ఘనంగా దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ “150వ జయంతి వేడుకలు

ఏక్తాదివస్ ను పురస్కరించుకుని దేశ ఐక్యత, అఖండతను కాపాడతామని అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ..

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

భారత మొదటి ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు హైదరాబాద్ బస్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ ఈడీ సిహెచ్.వెంకన్న , పలువురు అధికారులు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ఈడీ సిహెచ్.వెంకన్న మాట్లాడుతూ భారతదేశ మొదటి ఉప ప్రధాని , హోంమంత్రిగా దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.



స్వాతంత్ర్యానంతరం సుమారు 560కి పైగా ఉన్న స్వదేశీ సంస్థానాలను ఎటువంటి రక్తపాతం లేకుండా భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చూపిన అసాధారణ దౌత్యనీతి, దృఢ సంకల్పం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగిందని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చి ‘ఉక్కు మనిషి గా ఖ్యాతిగాంచిన ఆయన, ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ, పటిష్టమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించారని ఈడీ వెంకన్న అన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, దేశ ఐక్యత మరియు అఖండతను కాపాడతామని ఈసందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఏ విజయపుష్ప, సిపిఎం ఉషాదేవి,సిటీఎం భీంరెడ్డి, ఈఈ రమేష్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పర్యాటకా నికి ఉత్తమ వైవిద్యమాధి (ణఅజవతీంవ)అవార్డు



హైదరాబాదు అక్టోబర్ 31 జనతెలంగాణ

ముంబయి లో అక్టోబర్ నుంచి29-31వరకు మూడు రోజులుగా జరుగుతున్న ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్ లో ఈవెంట్ లో దాదాపు , 4రాష్ట్రాలు100స్టాలు 200ఎగ్జిబిటర్లు టూర్ ఆపరేటరులు ట్రావెల్ ఎజెంట్ దాదాపు 2000 పాల్గున ఈ ఎగ్జిబిషన్ లో తెలంగాణ పర్యాటకా నికి ఉత్తమ వైవిద్యమాధి (ణఅజవతీంవ)అవార్డును హైదరాబాద్ ఽరంగారెడ్డిజిల్లా పర్యాటక అధికారి ఎస్.ప్రభాకర్ ూణూ× చైర్మన్ దర్మేందర్ సింగ్ చేతులమీద అవార్డు అందుకున్నారు.

కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మాట్లాడడం విడ్డూరంగా ఉంది

రైతు కమిషన్ కార్యాలయంలో మీడియాతో సమావేశమైన కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి.

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

కోదండరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ

ఎల్ నినో రాకముందే రైతు కమిషన్ సీఎం గారిని కలిసి పంటల మార్పిడి నివేదికను ఇచ్చాం అని అన్నారు

వైఎస్ హయాంలో వ్యవసాయ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారితో సంప్రదించాం అని పేర్కొన్నారు

ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన ఉండి పనిచేయాలనీ

ప్రజా సమస్యలు, రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తెచ్చింది లేదు

కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మాట్లాడడం విడ్డూరంగా ఉంది

కరువు ఎవరైనా తెస్తారా

అఖిల పక్ష సమావేశంలో సైతం బీఆర్ఎస్ నేతల మాటలు



దారుణంగా వున్నాయన్నారు

బిఆర్ఎస్ నేతలు ఇంకా అధికారంలోనే వున్నట్లు మాట్లాడుతున్నారు

తెలంగాణలో గొలుసు కట్టు చెరువులు నిర్లక్ష్యం చేయబడ్డాయి

దానిపై కూడా కమిషన్ ఓ నివేదిక ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కు అందజేస్తాం అని తెలిపారు

చెరువుల పునరుద్ధరణ, రక్షణపై చేపట్టాల్సిన చర్యలపై నివేదికలో రూపొందించాం

రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఎల్ నినో పై కరపత్రాలు రూపొందించాం

బియర్ఎస్ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారనీ ఆరోపించారు

చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు

రాహుల్ గాంధీ కూడా వచ్చి రైతు కుటుంబాలను పరామర్శించారు

కానీ వీలల్లా చేయలేదు.

ఎల్ నినో సమస్యలో రైతులకు అండగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందనీ

రైతాంగానికి ఒక సూచన చేయాల్సింది పోయి విమర్శించడం సరికాదు.

రైతులకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి. అని తెలిపారు

జాతీయ సమైక్యతే లక్ష్యంగా ముందుకు సాగాలి

- డిజిపి కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్



హైదరాబాద్, అక్టోబర్ 31: జన తెలంగాణ

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిడ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.

మల్టీ జోన్-× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐజీ (పిడఎల్) గజరావు భూపాల్, మల్టీ జోన్-× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తో పాటుగా ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య, పలువురు పోలీసు అధికారులు, సీఏవోలు, ఏవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 3.50 లక్షల గంజాయి పట్టివేత..

7 కేజీల గంజాయి స్వాధీనం.

కారు ముగ్గురు వ్యక్తుల అరెస్ట్..

హైదరాబాద్ అక్టోబర్ 31 జన తెలంగాణ

కడప, నెల్లూరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు స్నేహితులు అరకు ప్రాంతాల నుంచి కారులో గంజాయిని తీసుకు వచ్చి హైదరాబాదులో అమ్మకాలు జరుపుతుండగా ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం సీఐ నాగరాజు సిబ్బందికి శనివారం ఉదయం పట్టుబడ్డారు.

నిందితుల వద్ద ఏడు కేజీల గంజాయి, ఒక కారు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే..

బెంగళూరులో భరత్ ఫిన్ మెషిన్ లో హెచ్ఆర్ గా పనిచేస్తున్న చెవుల మహేష్ కుమార్ (34) అనే వ్యక్తి పెట్టుబడి పెట్టి నెల్లూరుకు చెందిన గంప ప్రశాంత్ (21), దండు మనోజ్ కుమార్ (24) ఈ ముగ్గురు వ్యక్తులు కలిసి కారును అద్దెకి తీసుకొని వైజాగ్ దగ్గర ఉన్న అరకు వెళ్లి రూ. 5000 కు కేజీ గంజాయి చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్ కు తీసుక వచ్చి గంజాయి అమ్మకం దారులకు రూ. 50 వేలకు



కేజీ చొప్పున అమ్మకాలు జరుపు తున్నారు.

రాజేంద్రనగర్ ప్రాంతంలోని గగన్ పహాడ్ వద్ద కారులో తీసుకువచ్చిన ఏడు కిలోలను గంజాయిని అమ్మకం దారులకు ఇవ్వడానికి తయారవుతున్న సమయంలో సిఐ నాగరాజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు.

కారులో ఉన్నటువంటి రూ. మూడున్నర లక్షల విలువ చేసే ఏడు కిలోల గంజాయిని, కారును, ముగ్గురు వద్ద ఉన్నటువంటి సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయిని కారును రాజేంద్రనగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

ఎల్కతుర్తి మండలంలో బీజేపీ సంస్థాగత నిర్మాణానికి శ్రీకారం

●నాలుగు గ్రామాల్లో బూత్ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక:మంతుర్తి శ్రీకాంత్ యాదవ్





భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో పార్టీ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కేశవపూర్, ఇంద్రనగర్, దండేపల్లి, ఎల్కతుర్తి గ్రామాల్లో నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, పలు బూత్‌లకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్కతుర్తి గ్రామంలో పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతను సంతరించుకుంది.మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీల ఎన్నిక ప్రక్రియను చేపట్టారు.

ఎల్కతుర్తిలో మూడు బూత్‌లకు అధ్యక్షుల ఎన్నిక

ఎల్కతుర్తి గ్రామంలో నూతనంగా మూడు బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, 314వ బూత్ అధ్యక్షుడిగా గోడిశాల రాజు, 315వ బూత్ అధ్యక్షుడిగా అల్లి కిరణ్, 316వ బూత్ అధ్యక్షుడిగా గూడెల్లి దశరథంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అల్లి సురేష్, అల్లి కిరణ్, దశరథం, దూడ రమేష్, కందుకూరి శ్రీనివాస్, కడారి లింగయ్య తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరారు.వీరికి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిదురల వెంకటేష్, సీనియర్ నాయకులు జనగాని కిష్టయ్య, నాంపల్లి అశోక్, పెరుగు మధు, కొమ్మిడి విజయేందర్ రెడ్డి, నమిండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో నాలుగు బూత్‌లకు నూతన అధ్యక్షులు

దండేపల్లి గ్రామంలో నాలుగు బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, 289వ బూత్ అధ్యక్షుడిగా మాచర్ల వెంకటేష్, 290వ బూత్ అధ్యక్షుడిగా పనుగంటి లక్ష్మారెడ్డి, 291వ బూత్ అధ్యక్షుడిగా కడారి సంపత్ రావు, 292వ బూత్ అధ్యక్షుడిగా కాటుకూరి కార్తీక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మాచర్ల తిరుపతి, మండల కార్యదర్శి చీర్ల శ్రీనివాస్, నరేడ్ల శంకర్, మాచర్ల శంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రనగర్‌లో తొలిసారిగా బీజేపీ బూత్ కమిటీ ఏర్పాటు

ఇంద్రనగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ చరిత్రలో తొలిసారిగా బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. 319వ బూత్ అధ్యక్షుడిగా నమిండ్ల ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కడారి ప్రసాద్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

కేశవపూర్‌లో మూడు బూత్‌లకు అధ్యక్షుల ఎన్నిక

కేశవపూర్ గ్రామంలో మూడు బూత్‌లకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. 320వ బూత్ అధ్యక్షుడిగా ఈర కుమారస్వామి, 321వ బూత్ అధ్యక్షుడిగా పుట్ట కనకయ్య, 322వ బూత్ అధ్యక్షుడిగా గన్నోజు రాకేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పోలు నరేష్, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ పోలు శివసేన, జెల్ల రాజు, పోలు రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బూత్‌ను పటిష్టమైన శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతాం

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణంలో బూత్ కమిటీలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి బూత్‌లో సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ, కార్యకర్తలందరూ క్రమశిక్షణ, అంకితభావం, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ, ప్రతి బూత్‌ను పార్టీకి బలమైన పునాదిగా, పటిష్టమైన శక్తి కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల భాగస్వామ్యంతో భవిష్యత్తులో మరిన్ని సంస్థాగత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం,





●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపల్లిలో ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు

●గ్రామ అధ్యక్షుడిగా బొంకూరి దేవ మాదిగ ఎన్నిక



విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు, హనుమకొండ జిల్లా నాయకత్వం సూచనల మేరకు ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ, మండల కార్యదర్శి చిలుముల వినోద్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా అవకాశాల సాధన, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎంఎస్ఎఫ్ వేదికగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయిలో విద్యార్థులను సంఘటితం చేసి విద్యా చైతన్యాన్ని విస్తరించడమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.నూతన కమిటీ గ్రామ అధ్యక్షుడిగా బొంకూరి దేవ మాదిగ, ఉపాధ్యక్షుడిగా అడ్డూరి సుశాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చుంచు శ్రీశాంత్ మాదిగ, కార్యదర్శిగా బొంకూరి హర్షవర్ధన్ మాదిగ, కోశాధికారిగా బొంకూరి సాయి రితిక్ మాదిగలను ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా బొంకూరి బాలు మాదిగ, చుంచు ప్రభుతేజ మాదిగ, బొంకూరి అంజి మాదిగ, చుంచు సాహిత్ మాదిగ, చిలుముల సంజయ్ మాదిగ, బొంకూరి వివేక్ మాదిగ, బొంకూరి వికాస్ మాదిగ తదితరులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, చిలుముల ప్రమోద్ మాదిగ, బొంకూరి అనిల్ మాదిగ, అడ్డూరి సుధాకర్ మాదిగ, అల్లకొండ మహేష్ మాదిగ, బొంకూరి చందు మాదిగ, బొంకూరి తేజ మాదిగ, బొంకూరి ఉదయ్ మాదిగతో పాటు పలువురు మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.నూతన కమిటీ విద్యార్థుల ఐక్యతకు వేదికగా నిలిచి, గ్రామంలో విద్యా చైతన్యాన్ని పెంపొందిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

జిల్లాలోని రైస్ మిల్లర్లతో మరియు డిఫాల్ట్ మిల్లర్లతో శ్రీ కె మనోహర్ కుమార్ రాథోడ్ జాయింట్ కమిషనర్





పౌరసరఫరాల కార్యాలయం హైదరాబాద్ గారు మన జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించిన బడినారు సదరు అధికారి అయిన శ్రీ జాటోతు మనోహర్ కుమార్, ఈరోజు జిల్లాలోని రైస్ మిల్లర్స్ అందరితో కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమీక్షా సమావేశం నిర్వహించినారు ఇట్టి సమావేశములో రైస్ మిల్లురకు (సిఎంఆర్) బియ్యం రాబట్టుకోవడానికి మిల్లుల వారిగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. డిఫాల్ట్ మిల్లర్లనుండి 45 రోజులలో (సిఎంఆర్) బకాయిలు చెల్లించాలి అని ఆదేశించడం జరిగింది. ఇట్టి సమావేశములో అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ , జిల్లా పౌరసరఫరా అధికారి జి. రమేష్ , జిల్లా పౌర సరఫరా మేనేజర్ జి .మనోజ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ (పౌరసరఫరాలు) పాల్గొనడం జరిగింది.జిల్లా పౌర సరఫరా అధికారి, మహబూబాబాద్.

ఒకే దేశం-ఒకే ఎన్నిక అంశంపై వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో ఒకే దేశం-ఓకే ఎన్నిక , అనే అంశంపై శనివారం రోజున వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ మంచిర్యాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, అధ్యక్షత వహించారు, ఒకే దేశం-ఓకే ఎన్నిక, అనే అంశంపై డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ఒకే దేశం-ఒకే ఎన్నిక, అంశంపై ప్రసంగించడానికి ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, మూడు నిమిషాల చొప్పున కాలవ్యవధిని న్యాయ నిర్ణేతలు నిర్ణయించారు, డిగ్రీ విద్యార్థులు ఎంతో ఆసక్తితో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో వారి యొక్క ప్రసంగాల్ని చాలా ఉత్సాహంగా వ్యక్తిపరిచారు, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, మాట్లాడుతూ ఒకే దేశం-ఓకే ఎన్నికపై, అంశం పై నిర్వహించిన





సెమినార్ లో (1)ఏ. కార్తీక్, (ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల) 2, శివ నందిని (వాగ్దేవి డిగ్రీ కళాశాల),3 సాయి విగ్నేష్, (మి మ్స్), డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాలు సాధించినట్లు, విద్యార్థిని, విద్యార్థులు, చక్కగా పలు అంశాలను వివరించారని, విద్యార్థులను అభినందిస్తున్నట్లు యువత ఎన్నికల్లో పాల్గొంటూ ఎన్నికలపై అవగాహన లేని వారికి చైతన్యం కలిగించాలని, నాయకుల్ని ఎన్నుకునే విధానంలో ఓటర్ ప్రాధాన్యతే ఎక్కువగా ఉంటుందని, దేశ అభివృద్ధికి ఎన్నికలు ఎంతో కీలకమని, ఓటు వేసే సమయంలో ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా, దేశ భవిష్యత్తు అంతా నేటి యువత చేతుల్లో ఉందని, విద్యార్థిని విద్యార్థులకు హితవు పలికారు, ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. కుమారస్వామి, అధ్యాపకులు, పాల్గొన్నారు

అర్హులైన పట్టభద్రులు గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలి .

మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్.



మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోగా తమ ఓటును నమోదు చేసుకోవాలని బీజేపీ నాయకులు, మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్. ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఓటరు నమోదు చేసుకొని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

వీబీజీ రామ్ జి పథకంలో నీటి సంరక్షణ,

36 ఏళ్ల ఆర్టీసీ ప్రస్థానానికి వీడ్కోలు.. డ్రైవర్ రాములు పదవీ విరమణ

●ఆర్టీసీ సంస్థకు రాములు సేవలు అభినందనీయం --హింగే భాస్కర్



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గుడేల్లి రాములు ఆర్టీసీ సంస్థలో 36 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి శనివారం పదవీ విరమణ పొందారు.హనుమకొండ లోకల్ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన ఆయన, సుదీర్ఘకాలం పాటు ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సేవలు అందిస్తూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ హింగే భాస్కర్ గుడేల్లి రాములును శాలువాతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ.. 36 సంవత్సరాల పాటు ఆర్టీసీ సంస్థలో క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డ్రైవర్‌గా బాధ్యతాయుతమైన వృత్తిని చేపట్టి వేలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో రాములు చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లను ఎదుర్కొంటూ విధులకు ప్రాధాన్యతనిస్తూ సేవలందించిన రాములు, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాషభోయిన కుమార్ యాదవ్, టీచర్ కుమార్, కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని గుడేల్లి రాములును ఘనంగా అభినందించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

భూగర్భ జలాల పెంపుదలకు చర్యలు,

●జైపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్,



జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వీబీజీ రామ్ జి పథకంలో భాగంగా నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కమ్యూనిటీ సోక్ పిట్‌ల నిర్మాణాలకు సంబంధించి మార్కౌట్ ఇవ్వడం జరిగిందని జైపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా జైపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, మాట్లాడుతూ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసి పట్టి, భూగర్భ జలాల నిల్వలను పెంపొందించడంతోపాటు నీటి వనరుల సంరక్షణకు దోహదపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ రాజ మల్లయ్య, జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, ఈసీ రాజ మొగిలి, పాల్గొన్నారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

మానవత్వానికి మరో చిరునామా "మహర్షి" సేవా సంస్థ.

• మేడారం చిన్నారి యువిన్‌కు కృత్రిమ కాలు అమరిక.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ఆపన్నులకు చేయూతనిస్తూ కొనసాగుతున్న 'మహర్షి' స్వచ్ఛంద సేవా సంస్థ సేవా ప్రస్థానంలో మరో మానవీయ ఘట్టం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు కాలును కోల్పోయి ఏడు నెలలుగా మంచానికే పరిమితమైన ఓ చిన్నారికి కృత్రిమ కాలు అమర్చించి, అతడి జీవితంలో కొత్త ఆశలు చిగురింపజేశారు. ములుగు జిల్లా, తాడ్వాయి మండలం,మేడారం గ్రామానికి చెందిన సిద్ధబోయిన రమేష్, స్వప్న దంపతుల పెద్ద కుమారుడు యువిన్ ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలును కోల్పోయాడు. అప్పటి నుంచి బాలుడు నడవలేని పరిస్థితిలో ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తమ కుమారుడు మళ్లీ ఎప్పుడు నడుస్తాడోనని ఎదురుచూస్తున్న ఆ తల్లిదండ్రులకు మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ రూపంలో ఆశాకిరణం కనిపించింది.ఈ క్రమంలో అక్టోబర్ 16న సమ్మక్క సారలమ్మ దర్శనానికి మేడారం వెళ్లిన భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా, పినపాక మండలానికి చెందిన మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు తోలెం శ్రీనివాసరావు బాలుడి పరిస్థితిని తెలుసుకున్నారు. చిన్నారి దీనస్థితిని చూసి బాలుడికి కృత్రిమ కాలు ఏర్పాటు చేయిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ విజయవాడలోని మూల్యాంకన కేంద్రం ద్వారా జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కృత్రిమ కాలును ఉచితంగా సమకూర్చేందుకు కృషి చేశారు. దాత కస్తూరి శ్రీనివాసరావు దంపతుల ఆర్థిక సహకారంతో పాటు మేనేజర్ జిన్ను నాగరాజు సహకారం, సమన్వయంతో అక్టోబర్ 30న బాలుడు యువిన్‌కు కృత్రిమ కాలును అమర్చారు.ఏడు నెలలుగా మంచానికే పరిమితమైన తమ కుమారుడు కృత్రిమ కాలు సహాయంతో తిరిగి నడవడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలో మళ్లీ ఆత్మవిశ్వాసం కనిపిస్తుండటంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా తమ కుమారుడికి ఉచితంగా కృత్రిమ కాలు ఏర్పాటు చేయించిన తోలెం శ్రీనివాసరావుకు, సహకరించిన దాతలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

- సేవే లక్ష్యంగా.. మానవత్వమే మార్గంగా....!

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన సేవకు నిదర్శనమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. కేవలం హామీ ఇవ్వడమే కాకుండా, ఇచ్చిన మాటను కార్యరూపంలో పెట్టి ఓ చిన్నారి జీవితంలో సంతోషాన్ని నింపిన మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను పలువురు అభినందిస్తున్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని స్థానికులు, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ప్రత్యేక విద్యా సహకారానికి " ప్రశాస్త్ "తోడ్పాటు : ఎంఈఓ కొమరం నాగయ్య.



ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి తగిన విద్యా సహకారం అందించేందుకు రూపొందించిన ప్రశాస్త్ అనువర్తనంపై పినపాక మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ఆధ్వర్యంలో పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రవేశం ద్వారా తరగతి ఉపాధ్యాయులకు విద్యార్థుల పరిశీలన బాధ్యతలు కేటాయించే విధానం, ఉపాధ్యాయుల ప్రవేశం ద్వారా తరగతిలోని ప్రతి విద్యార్థిని పరిశీలించి వివరాలు నమోదు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించారు. విద్యార్థులను పరిశీలనకు అర్హులుగా గుర్తించడం, అవసరం లేనివారిగా నమోదు చేయడం వంటి అంశాలను వివరించారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వారికి అవసరమైన విద్యా సదుపాయాలు, తగిన సహకారం అందించవచ్చని, ఈ విధానాన్ని ఉపాధ్యాయులందరూ అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయురాలు దీవెన, వనరుల వ్యక్తి సంతోష్, సమ్మిళిత విద్య వనరుల ఉపాధ్యాయురాలు అంబికతో పాటు మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సంక్లిష్ట వనరుల కేంద్రాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు.



దేశ ఐక్యత, సమగ్రతతో పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి అందించిన సేవలను, తీసుకున్న కీలక నిర్ణయాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆమె చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆమె చూపిన తెగువ, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా దేశం కోసం అంకితభావంతో పనిచేసిన మహానేతల ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తొలేం కళ్యాణి, దిశా కమిటీ అధ్యక్షుడు సమ్మయ్య, సర్పంచులు వెంకటేష్, బాబురావు, చందర్రావు, ఉప సర్పంచులు రామ్మోహన్, అచ్చు నవీన్, నిట్టా శిరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, లక్ష్మారెడ్డి, గుట్టయ్య, సతీష్ , వార్డు సభ్యులు వజ్జ రమేష్, తొలేం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో,చట్టాల అమలులో రాజీపడొద్దు: మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,(ఐపీఎస్)





శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టాల అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీసు అధికారులను ఆదేశించారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం రోజున జైపూర్ ఏసీపీ కార్యాలయాన్ని మంచిర్యాల డీ.సీ.పీ, ఏ. భాస్కర్, తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు,వాటి పురోగతి,నిందితుల అరెస్టులు,ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు.

రౌడీషీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడంతో పాటు,ప్రతి కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, చెన్నూర్ సీఐ బన్సీలాల్, కోటపల్లి సీఐ ఎల్. కృష్ణ, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లాలో చికెన్ షాపులకు ఫామ్ నుండి కోళ్లు వస్తాయి మరి మటన్ షాపుల నిర్వాహకులకు అనుమతులు ఉన్నాయా?

• మటన్ షాపుల నిర్వహణకు నిబంధనలు ఏమిటి? అనుమతులపై ప్రజల్లో చర్చ!

• జిల్లాలో మటన్ షాపుల అనుమతులపై సంబంధిత శాఖల అధికారులు స్పందించాలి!



మహబూబాబాద్ లో మాంసం అమ్మకాలపై పర్యవేక్షణ ఏది? గొర్రెలు మేకల మాంసం నాణ్యతను తనిఖీ చేసే మున్సిపాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కిలో కు వెయ్యి నుండి వెయ్యి వంద రూపాయలు ధర పెట్టి అమ్ముతున్న, మాంసం నాణ్యత పై సరైన పర్యవేక్షణ ఉందా అనే సందేహం ఉంది మరియు మహబూబాబాద్ ప్రజలు మటన్ షాపు యొక్క మొద్దులు మీద వీధి కుక్కలు నీను వాసనకు రాత్రిపూట కుక్కలు లేదా వేరే జంతువుల వల్ల క్రిమికీటకాలు చేరే అవకాశం ఉంది అవి ప్రజల ఆరోగ్యం పట్ల షాపు యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. సరైన కబేలా లేక బ్రతికినవి కోస్తున్నారా లేక మరణించినవి తెచ్చి ప్రజలను ఏమార్చుతున్నారా అర్థం కాని పరిస్థితి ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తారా, షాపులకు సరైన గైడ్ లైన్స్ ఇస్తారా, వ్యర్థాలతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పారిశుధ్యతపై అనుమతులు ఉన్నాయా మాంసం పై అధికారుల ముద్ర ఉంటుందా అన్నది పరిశీలించాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట సంబంధిత అధికారులు స్పందించి,మహబూబాబాద్ జిల్లాలో ప్రతీ ఆదివారం లేక సాధారణ రోజుల్లో కూడా చికెన్ మటన్ విక్రయాలు భాగా నే సాగుతున్నాయి కానీ ప్రజల ఆరోగ్యం పరిశుభ్రత పాటించని మాంసం వ్యాపారుల ఉంటే నిబంధన ప్రకారము చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

యు.డి.ఐ.డి., సదరం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి,

సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్,



యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న యు.డి.ఐ.డి. సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ధ్రువీకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ పనుల పురోగతిపై సమీక్షించి, సంబంధిత అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్రీధర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, డి పి ఎం అన్నాజీ, మెప్మా పి.డి. సుభాష్, విద్యాశాఖ సిబ్బంది, సదరం డిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ ఉక్కు మహిళ ... ఇందిరాగాంధీ : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

- మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన గొగ్గల రవి, పూనెం శ్యామ్ కుమారి లకు సన్మానం.

కార్యకర్తలను ప్రోత్సహిస్తూ నాయకత్వానికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఇందిరా గాంధీ దేశసేవ, త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప నాయకురాలని కొనియాడారు. అదేవిధంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో కరకగూడెం మండలం నుంచి బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన గొగ్గలి రవి, పునెం శ్యాం కుమారి లను మండల కాంగ్రెస్ పార్టీ తరఫున శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులు, కార్యకర్తలకు సముచిత అవకాశాలు కల్పించడం అభినందనీయమని, ఎమ్మెల్యే నాయకత్వంలో కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ బండి వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, సర్పంచ్ లు పోలేబోయిన సుజాత,ఎర్రం పొట్టయ్య,తోలెం రమేష్ , బాడిష పార్వతి , ఉప సర్పంచ్లు పూజారి వెంకన్న, గాంధర్ల రామనాథం, మాజీ ఉప సర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ,మండల నాయకులు షేక్ రఫీ, గొగ్గలి కృష్ణ, చందా శ్యాం, జిమ్మిడి నవీన్, గోగు సాయి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి పోలీసుల చేయూత.



గిరిజనుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పోలీసులు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పినపాక మండలం,ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్యనగర్ గుత్తికోయ గుంపులో గిరిజన కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచించారు. మద్యపానం, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. గిరిజనుల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రఘు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగవరప్పాడు శివార్లలో ముమ్మర వాహన తనిఖీలు

•అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా



గుడివాడ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో గుడివాడ పట్టణంలోని నాగవరప్పాడు శివార్లలో వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. గుడివాడలో ఎన్నికలు లేకపోవడంతో పక్క నియోజకవర్గాల నుంచి అక్రమంగా మద్యం తరలించే అవకాశాలు ఉన్నాయన్న అంచనాతో ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బంది నాగవరప్పాడు శివార్లలో ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలు, వాటిలో తరలిస్తున్న వస్తువుల వివరాలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో మద్యం అక్రమ రవాణా, అనధికార విక్రయాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మద్యం తరలించినా, అక్రమంగా నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 01, 2026

అదుర్స్ బామ్మ ఇక లేరు



'అదుర్స్' చిత్రంలో ఎన్టీఆర్ బామ్మ పాత్రలో నటించి మెప్పించిన వత్సల రాజగోపాల్ (93) ఇకలేరు. వయోధిక ఆరోగ్య సమస్యలతో ఆమె చెన్నైలో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. కేరళలోని తిరువనంతపురంలో పుట్టిన వత్సల రాజగోపాల్‌కు చిన్నతనం నుంచే నటనపై ఆసక్తి ఉండేది. పెళ్లయిన తర్వాత చెన్నైకు వచ్చి స్థిరపడ్డారు. కార్టూనిస్ట్ శ్రీధరన్ నిర్వహించిన 'రసిగ రంగ' థియేటరు గ్రూపులో 1979లో చేరి రంగస్థల కళాకారిణిగా కెరీర్‌ను ప్రారంభించారు. 1990ల్లో అనేక తమిళ బుల్లితెర ధారావాహికల్లో నటించారు. ఆమె నటన ఆకట్టుకోవడంతో 'రోజా' (1992) చిత్రంలో మణిరత్నం అవకాశం కల్పించారు. అప్పటికే ఆమెకు 60ఏళ్ల కావడం గమనార్హం. సుమారు 450 నాటకాలు, 20పైగా చిత్రాల్లో నటించారు. వాటిలో 'సతీ లీలావతి', 'రిథమ్', 'అపరిచితుడు' లాంటి హిట్ చిత్రాలు ఉన్నాయి.

నాన్నా.. నువ్వు చెడ్డవాడిగా చేస్తున్నావా?: కొడుకు ప్రశ్న గురించి చెప్పిన యశ్



రామాయణం ఆధారంగా భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' . ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రాక్షసరాజు రావణాసురుడి పాత్రలో ప్రముఖ కన్నడ నటుడు యశ్ కనిపించనున్నారు. అయితే, తాను రాముడి పాత్ర చేయకుండా, రావణుడిగా నటిస్తున్న విషయం తెలిసి తన కుమారుడు షాకైనట్లు యశ్ చెప్పారు.

"నేను మా అబ్బాయికి రామాయణం కథ చెప్పి, అందులో రావణుడి పాత్ర చేస్తున్నట్లు చెప్పాను. అది విని అతడు ఆశ్చర్యపోయాడు. 'నో.. నువ్వు చెడ్డవాడి పాత్ర చేస్తున్నావా? అలా ఎందుకు చేస్తున్నావు' అని అడిగాడు. అప్పుడు నేను ప్రజలకు రామాయణం గురించి పూర్తిగా చెప్పాలంటే, రావణుడి పాత్ర గురించి కూడా చెప్పాలి. చెడ్డ పాత్ర చేస్తున్నంత మాత్రాన అతడి చెడ్డ పనులను మనం సమర్థిస్తున్నట్లు కాదు అన్నాను. దీంతో పాటు రాముడిలోని విలువలు, సద్గుణాలను వివరించి, ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని నా పిల్లలకు చెప్పాను. మీరు తెరపై మీ తండ్రి నటనను చూసి ఆనందించొచ్చు, కానీ ఆ పాత్రను స్ఫూర్తిగా తీసుకోకూడదని వివరించాను" అని యశ్ చెప్పారు. "అయితే, ఈ సినిమా చివర్లో నువ్వు యుద్ధంలో ఓడిపోయి చనిపోతావా అని మా అబ్బాయి అడిగాడు. ఈ ప్రశ్న నేను ఊహించలేదు. నటుడికి, అతడు చేసే పాత్రకి మధ్య వ్యత్యాసాన్ని నా కుమారుడికి అర్థమయ్యేలా చెప్పేందుకు కాస్త కష్టపడాల్సి వచ్చింది" అని యశ్ అన్నారు.

అడ్వాన్స్ బుకింగ్స్‌తో రూ.40కోట్లు

'రామాయణ' నవంబరు 5న విడుదలవుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్‌లో సత్తా చాటుతోంది. భారత్‌లో ముందస్తు బుకింగ్ ద్వారా శనివారం ఉదయానికి 4 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వీటిద్వారా సుమారు రూ.20 కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రపంచవ్యాప్తంగా రూ.40 కోట్ల మార్కును అందుకున్నట్లు తెలిపాయి.

"సమ్మర్ హాలిడేస్" సినిమా చూస్తున్నప్పుడు మీ బాల్యాన్ని గుర్తు తెచ్చుకుంటూ, ప్రతి పాత్రకు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతారు - ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని

జన తెలంగాణ సినిమా



కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నవంబర్ 6న "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని

ఈ కథ విన్నప్పుడు మనసును హత్తుకుంది. నా రియల్ లైఫ్, నా చైల్డ్ హుడ్ మెమోరీస్ గుర్తుకువచ్చాయి. ఈ సినిమాలో అమ్మమ్మ పాత్రలో జయసుధ చెప్పే డైలాగ్స్ మా అమ్మమ్మ చెప్పినట్లు, వాసుకి గారు చెప్పే మాటలు మా అమ్మ చెప్పినట్లు అనిపించాయి. మా అమ్మ అలాగే నాతో మాట్లాడేది. నాతో పాటు ప్రేక్షకులకు కూడా అదే ఫీల్ కలుగుతుందని నమ్మాను. ఈ కథలో చిన్నపిల్లల పాత్రలను టీనేజ్ లోకి మార్చి ఒక లవ్ స్టోరీ పెట్టి కమర్షియల్ గా మార్చవచ్చు. కానీ బాల్యంలో ఉండే ఆ ఇన్నోసెన్స్ పోతుంది. పాత్రల్లోని ఆ సున్నితత్వమే ఈ కథలో కీలకమైంది.

మనకు ట్రెండ్ బ్రేక్ చేసే సినిమాలో ఎన్నో వస్తుంటాయి. పెళ్లిచూపులు వంటి సినిమాల తర్వాత మన దగ్గర రొమాంటిక్ కామెడీ మూవీస్ ట్రెండ్ పోయింది అన్నారు. ఆ తర్వాత ప్రేమలు సినిమా తెలుగులో డబ్ అయి ఆదరణ పొందింది. ఆ తర్వాత లిటిల్ హార్ట్స్ వచ్చింది. "సమ్మర్ హాలిడేస్" కథను చెబితే మళ్లీ పిల్లల సినిమాలు ఇండస్ట్రీలో నిర్మిస్తారని, ఆ చిత్రాలకు మా సినిమా స్ఫూర్తిగా నిలుస్తుందని నమ్మాం. అమ్మమ్మగా నటించిన జయసుధ గారు మొన్న ట్రైలర్ లాంచ్ కు రావాల్సిఉంది. ఆమె నెక్ట్స్ ఈవెంట్ కు వస్తున్నారు.

నేను నమ్మిన కథను బలంగా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నా. సమ్మర్ సీజన్ లో మా సినిమా రిలీజ్ చేయాలని అనుకున్నా కుదరలేదు. ఇప్పుడు రిలీజ్ కుదిరింది కాబట్టి దీపావళి పండక్కి కరెక్టేమో అనిపించింది. ఈ నెల 30న వచ్చే సినిమాలు నవంబర్ 6కు వాయిదా పడతాయని భయపడ్డాం కానీ అవేమీ రావడం లేదు. లక్కీగా మా సినిమాకు దాదాపు సోలో రిలీజ్ దొరికిందని అనుకోవచ్చు. ఒక స్పెషల్ అటెంప్ట్ చేసే చిత్రాలకు, కొత్త నిర్మాతలు తీసే చిన్న చిత్రాలకు, స్థానికంగా రూపొందించే సినిమాలకు ప్రభుత్వం నుంచి ఏదైనా రాయితీ ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే థియేటర్స్ నుంచి రెవెన్యూ తగ్గిపోయింది. ఓటీటీలు పెద్ద సినిమాలే తీసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో చిన్న సినిమాకు ప్రభుత్వం సపోర్ట్ ఇస్తే బాగుంటుంది.

మా సినిమాకు నవంబర్ 6న మంచి థియేటర్స్ దొరుకుతున్నాయి. పాజిటివ్ టాక్ మొదలయ్యాక ఇంకా పెరుగుతాయి. మా సినిమాలో మెసేజ్ ఏమీ ఉండదు. మంచి ఎమోషన్స్ ఉంటాయి. పిల్లలు రెండు నెలలు వేసవి సెలవులు గడిపి తిరిగి వెళ్లిపోతుంది అమ్మమ్మ, ఆ ఊరి స్నేహితులు ఎమోషనల్ గా మారడం, అరుణ్, రోహన్ క్యారెక్టర్స్ మధ్య ఉండే బాండింగ్, తండ్రి కొడుకు ఎమోషనల్ సీన్స్ హార్ట్ టచింగ్ గా ఉంటాయి. నేను నిర్మాతగా అవార్డ్స్ ఆశించడం లేదు. థియేటర్స్ కు ప్రేక్షకులు వచ్చి మా సినిమాను సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా.

సమ్మర్ హాలిడేస్" సినిమా వర్కవుట్ అయితే ఇండస్ట్రీలో మరిన్ని ఇలాంటి మంచి చిత్రాలు వస్తాయని నమ్ముతున్నాను. నేను గర్ల్ ఫ్రెండ్ సినిమా నిర్మించినప్పుడు అది అన్ని వర్గాల ప్రేక్షకుల కోసం కాదు, ఒక సెక్షన్ చూస్తారని నమ్మాను. ఈ తరహా చిత్రాలను కూడా చూసే వాళ్లు ఉంటారు. ఎవరో ఒకరు అడుగు వేస్తేనే కదా మరొకరికి స్ఫూర్తిగా నిలుస్తాం. నేను ఫ్యూచర్ లో పెద్ద పెద్ద సినిమాలు చేసినప్పుడు, ఓ పదేళ్ల తర్వాత నా ప్రొడక్షన్ లో "సమ్మర్ హాలిడేస్" సినిమా వచ్చిందని గుర్తుపెట్టుకుంటాను. అలాంటి స్పెషల్ ఫిలిం ఇది. రోహన్, అరుణ్ పాత్రల్లో ఎంత సహజత్వం, సున్నితత్వం ఉందో అలాంటి ఇన్నోసెన్స్ , నిజాయితీ మా డైరెక్టర్ లో చూశాను. ఈ కథలో ఏ అంశం కావాలని తీసుకొచ్చినట్లు ఉండదు. మూవ్ మెంట్స్, విజువల్స్ కూడా అంతే సహజంగా తెరకెక్కించాడు.

ఈ ఏడాది సినిమాలు మొదటి ఆరునెలలు రిలీజ్ కు రాలేదు. ఇప్పుడు వరదలా వస్తున్నాయి. టీజర్ ల మీద టీజర్ లు, ట్రైలర్స్ మీద ట్రైలర్స్, పాటల మీద పాటలు రిలీజ్ అవుతున్నాయి. ప్రేక్షకులకు కూడా ఏదీ రిజిస్టర్ అయ్యే స్పేస్ ఇవ్వడం లేదు. మన ప్రొడ్యూసర్స్ ముందే ప్లాన్ చేసుకుని ఉంటే ఈ ఇయర్ సెకండాఫ్ లో ఇంతగా సినిమాల రద్దీ ఉండేది కాదు.

ప్రస్తుతం మా సంస్థలో సంగీత్ శోభన్, అనస్వరతో అంతా రాములోరు చూస్కుంటారు సినిమా నిర్మిస్తున్నాం. 80 శాతం చిత్రీకరణ పూర్తయింది. డిసెంబర్ రిలీజ్ అనుకున్నాం కానీ ఇప్పుడున్న పరిస్థితులు చూసి ఫిబ్రవరికి రిలీజ్ మార్చుకున్నాం. ఆ తర్వాత 35 మూవీ డైరెక్టర్ నందకిషోర్ తో ఒక సినిమా, కిష్కిందపురి దర్శకుడు కౌషిక్ తో ఒక సినిమా చేయబోతున్నాను. సంక్రాంతి తర్వాత ఈ సినిమాలు సెట్స్ మీదకు వెళ్తాయి.

తాతయ్య పుట్టిన నేలతో ఎంతో ప్రత్యేక అనుబంధం: ఉపాసన



అపోలో హాస్పిటల్స్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్, అగ్ర నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన చిత్తూరు ప్రాంతంతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. చిత్తూరులో అపోలో విద్యాసంస్థల ద్వారా 5,900 మంది విద్యనభ్యసిస్తుండటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే అర్ధగిరి ఆలయంలో 'రామ రక్షా' విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. ప్రముఖ శిల్పి అరుణ్ యోగిరాజ్ ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. తన తాతయ్య, అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ ప్రతాప్ సి.రెడ్డి పుట్టిన నేలతో తనకున్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైనదని ఉపాసన గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆమె ఓ వీడియోను షేర్ చేశారు.

దిల్జీత్‌కు క్షమాపణలు చెప్పిన అభిజిత్ దీప్కే..



నటుడు, గాయకుడు దిల్జీత్ దోసాంజ్‌తో వివాదంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెనక్కి తగ్గారు. దిల్జీత్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టిన ఆయన.. తన వ్యాఖ్యల వల్ల బాధ కలిగితే క్షమించాలని కోరారు. తనకు దిల్జీత్‌పై ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని, ఆయనంటే ఇప్పటికీ ఎంతో గౌరవం, అభిమానం అని పేర్కొన్నారు.

ఈ ఏడాది జూన్‌లో కాక్రోజ్ జనతా పార్టీ దిల్లీలో ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే. నాడు ఆ నిరసనలకు సపోర్ట్ చేస్తారా అని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు దిల్జీత్ స్పందిస్తూ.. "నన్ను వీటికి దూరంగా ఉంచండి. నేను ఒక ఆర్టిస్టును. రాజకీయ నాయకుడిని కాదు" అని వ్యాఖ్యానించారు. దీంతో అప్పట్లో గాయకుడిపై విమర్శలు వచ్చాయి. నాడు అభిజీత్ దీప్కే కూడా ఆయన వ్యాఖ్యలను తప్పుబట్టారు. విద్యార్థుల నిరసనలకు మద్దతు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు. సామాజిక అంశాలపై తెరకెక్కిన 'సత్లుజ్' సినిమాలో నటిస్తూ.. విద్యార్థుల ఉద్యమంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం దిల్లీలో జరిగిన తన కచేరీలో దిల్జీత్ ఈ వివాదంపై స్పందించారు. "నేను ఆర్టిస్టును కాబట్టి మీ అందరినీ ప్రేమిస్తున్నాను. నేను మౌనంగా ఉంటున్నాను.. నన్ను అలాగే ఉండనివ్వండి. మీ అందరికీ నా మద్దతు ఉంది. కానీ, ఎలా పోరాడాలో పంజాబీలకు నేర్పించకండి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

దిల్జీత్ వ్యాఖ్యల అనంతరం అభిజీత్ దీప్కే ఇన్‌స్టాలో వివరణ ఇచ్చారు. "నిరసనల వేళ మీ వ్యాఖ్యలు నన్ను బాధపెట్టాయి. వ్యక్తిగతంగా మీపై నాకు ఎలాంటి వ్యతిరేకత, ద్వేషం లేదు. మిమ్మల్ని ఎప్పుడూ సామాజిక సమస్యలపై గొంతెత్తే వ్యక్తిగా భావించాను" అని పేర్కొన్నారు. భారతీయ సంగీతాన్ని దిల్జీత్ ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన తీరును అభిజీత్ ఈ సందర్భంగా ప్రశంసించారు. చివరగా.. "నన్ను మీ తమ్ముడిగా భావించి ఈ విషయాన్ని ఇక్కడితో వదిలేయండి" అని దీప్కే విజ్ఞప్తి చేశారు.

ట్రైన్ ప్రయాణంలో..



విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'ట్రైన్'. మిస్కిన్ దర్శకత్వంలో కలైపులి ఎస్.థాను నిర్మిస్తున్నారు. శ్రుతి హాసన్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబరు 4న థియేటర్లలోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా రిలీజ్ టీజర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "ఈ పిచ్చి ప్రయాణంలో అందరూ సిద్ధం..! ఈ ఏడాది అత్యుత్తమ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ట్రైన్' రిలీజ్ టీజర్ వచ్చేసింది.." అనే వ్యాఖ్యను పంచుకుంది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775